
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 29, అక్టోబర్ 2023    16 పేజీలు

2వ పేజీలో...

## మనోహరంగా శబరిస్మృతి యాత్ర

**-భద్రాద్రి రామయ్యకు అటవీ ఫల, పుష్పాలు సమర్పించిన గిరిజనం**

**-ఆకట్టుకున్న గిరిజన సాంస్కృతిక నృత్యాలు**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం ఆశ్వయుజ పూర్ణిమను పురస్కరించుకుని



2వ పేజీలో...

# నిజాయితీపరుడవైతే.. వందల ఎకరాలు ఎలా వచ్చాయి

**పదవి ఆశించని వాడివి సీటు కోసం కాంగ్రెస్‌లో ఎలా చేరావు : తుమ్మలపై మంత్రి పువ్వాడ ఫైర్**

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

నువ్వు నిజాయతీ పరుడవు అని చెప్పుకుంటున్నవ్.. నువ్వు నిజంగా నిజాయతీ పరుడివి అయితే వందల ఎకరాల పామాయిల్ తోటలు అన్ని ఎక్కడివి ..? బీఆర్ఎస్‌లో మంత్రి పదవికి ముందు మంత్రి పదవికి తరువాత ఎన్ని వందల ఎకరాలు సంపాదించావో మర్చిపోయావా అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాజీ మంత్రి తుమ్మలనాగేశ్వరరావుపై విరుచు కుపడ్డారు. నీ రాజకీయ జీవితం గురించి ప్రజలకు బాగా తెలుసునని, ఎంత మంది రాజకీయ నాయకులను బొందపెట్టావో.. ఎంతమంది రాజకీయ జీవితం నాశనం చేశావో.. ఎంత మందిని రాజకీయ హత్యలు చేశావో ఆ లెక్కలు అన్ని ప్రజలకు, మీ వల్ల నష్టపోయిన నాయకులకు తెలుసునని అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావే శంలో మంత్రి మాట్లాడుతూతుమ్మల నాలుకకు నరం లేదని, నోరు తెరిస్తే అన్ని అబద్ధాలు .. అడ్డదిడ్డమైన మాటలు ఆయనకే సాధ్యమని అన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో గృహలక్ష్మి నిలిపివేత



16లో..

**నాన్ షెడ్యూల్ ఏరియాకు మినహాయింపు**

**ఆదివాసీ సేన పిటిషన్‌పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు**

**"పెసా" నిబంధనలు అనివార్యమన్న న్యాయస్థానం**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయాలనుకున్న "గృహలక్ష్మి" పథకానికి షెడ్యూల్డ్ ఏరియాలో ఎదురు దెబ్బతగిలింది. తెలంగాణా హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులివ్వడంతో గిరిజన ప్రాంతాల్లో నివసించే గిరిజనేతర నిరుపేద కుటుంబాలకు నిరాశే మిగిలినట్లయింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆదివాసీసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాడి.సాయిబాబు రిట్‌పిటిషన్ నెంబర్: 29444/2023 ప్రకారం వ్యాజ్యం దాఖలు చేయగా, గౌరవ జస్టిస్ సివి.భాస్కరరెడ్డి బెంచ్.,19.10.2023 తేదీన ఇంటీరియం రిలీఫ్ ఇస్తూ నోటీస్ బిఫోర్ ఎడ్మిషన్‌గా తీసుకున్నారు. 16 ప్రభుత్వ విభాగాలను ఇందుతో ప్రతివాదులుగా చేర్చారు.



**కందాళ నాకు సరిరారు.. దమ్ముంటే నువ్**

# పోటీ చెయ్

**నాకు ఎక్కడ కాంట్రాక్ట్‌లు ఇచ్చావో చెప్పు**

**తడిబట్టలతో ప్రమాణానికి సిద్ధమా?**

**సీఎం కేసీఆర్‌కు పొంగులేటి సవాల్**

ప్రభాతవార్త, ఖమ్మం : 2014 తర్వాత నాకు కేసీఆర్ ఎక్కడ కాంట్రాక్ట్‌లు ఇచ్చారో నిరూపించాలని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపద్ధర్మ ముఖ్యమంత్రి పాలేరు నియోజక వర్గంలో నిర్వహించిన సభలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా కొందరు డబ్బు మదంతో, అహంకారంతో వస్తున్నారనే పదం వాడారని పాలేరు సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మీ అభ్యర్థి కందాళ తనకు సరిరారని ప్రజా తీర్పు కోరదలచుకుంటే సీఎం కేసీఆర్ పాలేరులో తనపై పోటీ చేయాలని సవాల్ విసిరారు.

2వ పేజీలో...



# కాంగ్రెస్‌లో కష్టపడే వాళ్లకు న్యాయం లేదు

**అభిమానుల నిర్ణయమే శిరోధార్యం**

**మీకోసం ఎంత దూరమైనా వెళ్తా**

**త్వరలోనే మళ్లీ మీ దగ్గరకు వస్తాను**

**ఆత్మీయ సమ్మేళనంలో కన్నీళ్లు పెట్టుకున్న మాధవిరెడ్డి**

ఖమ్మం రూరల్, కూసుమంచి, అక్టోబర్ 28, ప్రభాత వార్త

ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పని చేశాను, పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశాను. కార్యకర్తలకు కష్టం వచ్చిందని తెలిస్తే రెక్కలు కట్టుకుని వాలిపోయాను. కాని మహిళగా నాకు దక్కాల్సిన న్యాయం దక్కలేదు.. అంటూ బోరున విలపించారు తెలంగాణ రాష్ట్ర మహిళ నాయకురాలు రామ సహాయం మాధవిరెడ్డి. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండో జాబితాలో పాలేరు టిక్కెట్‌ను ఆశిస్తున్న మాధవి రెడ్డి పేరు లేపోవడంతో కలత చెందిన

2వ పేజీలో...

**కాంగ్రెస్ దాడిలో..**

# సీపీఎం కార్యకర్త మృతి

**భారీ బందోబస్తు నడుమ ఎర్రబోయిన అంత్యక్రియలు పూర్తి**

**గోవిందాపురం(ఎల్) గ్రామంలో భారీ ర్యాలీగా అంతిమయాత్ర**

**నివాళ్లర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని**





# నిజాయితీ పరుడవైతే వందల ఎకరాలు ఎలా వచ్చాయి

(మొదటి పేజీ తరువాయి..)

నేను ఎప్పుడు ఎక్కడా భూములు కబ్జా చేయలేదని, ప్రభుత్వం అధికారికంగా ప్రవేశపెట్టిన జీవో నెం.59 ద్వారా చట్ట ప్రకారం డబ్బులు కట్టి రోడ్‌ను కొనుకున్నా అది కూడా విలాసాలకు కాదని, హాస్పిటల్‌కు వెళ్ళేందుకు దారి మాత్రమేనని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనుభవించాల్సిన అనేక పదవులు స్వార్థంతో సొంత పార్టీ ఎమ్మెల్యేలను ఓడగొట్టి నువ్వు ఒక్కడివే అనుభవించావని, మొదట సైకిల్, తరువాత కారు, ఇప్పుడు చేతి గుర్తు నీ నిబద్ధత ఏమిటో ఇక్కడ అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు. కేవలం పదవుల కోసమే తప్ప ప్రజలకు మంచి చేయాలని నీకు ఎప్పుడు లేదని, నిజంగా పదవులు అవసరం లేదు అన్నోడివి మళ్ళీ కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యే పదవి కోసం ఆరాటపడరని హితవు పలికారు. ఖమ్మం జిల్లాలో నువ్వు మంత్రిగా ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు అన్నా తెచ్చావా .. నువ్వు జిల్లాకు చేసింది శూన్యమని అన్నారు.

ఉద్యమ సమయంలో నువ్వు లేవని, నీ మీద ఆధారపడి ప్రభుత్వం రాలేదని, అసలు జై తెలంగాణ అని ఎప్పుడైనా అన్నావా అని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి తుమ్మల మంత్రి పదవి ఇప్పించారు అనడం హాస్యాస్పదంగా ఉందని, నీ నాలుకకు నరం లేకుండా మాట్లాడుతున్నావని ఊరకనే అనలేదని ఎద్దేవా చేశారు. అపజయం ఎరుగని నాయకుడు కేసీఆర్ అని, మీరు వరుసగా అపజయం పొందుతున్నారని, అలాంటిది కేసీఆర్‌ను మీతో పోల్చుకోవడం ఏంటి ప్రశ్నించారు. మీ ఇద్దరు నాయకులు చెప్పిన వారికే టికెట్‌లు ఇచ్చారని, కానీ మీ మధ్య గొడవలతో పార్టీని నట్టేట ముంచారని, మీరు మీరు కొట్టుకుని పార్టీని నాశనం చేశారని అన్నారు. నా మంత్రి పదవి కోసం కందాలకు కేటీఆర్ డబ్బులు ఇవ్వడం ఏమిటని, తెలిసి మాట్లాడుతున్నావా లేక అజ్ఞానంతో మాట్లాడుతున్నావా .. లేక ఏదో అనాలి కాబట్టి అంటున్నావా .. కొంచెం సోయితో మాట్లాడాలని హితవు పలికారు. బాచుపల్లి మమత కాలేజ్ విషయంలో కేటీఆర్ భాగస్వామ్యం అని అంటున్నారు. అసలు మీకు ఎడ్యుకేషనల్ సొసైటీ గురించి తెలుసా, ఖమ్మం కళాశాలను విస్తరించి హైద్రాబాద్‌లో పెట్టిన దానిలో వాటాలు ఎలా ఉంటాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా నీ అహంకారం తగ్గించుకో .. కేసీఆర్ మీద అవాకులు.. చెవాకులు పేలితే ప్రజలే బుద్ధి చెపుతారు. ఈ సారి నిన్ను ఇంటికి పంపించడం తథ్యం. గడిచిన 9 ఏళ్ళ క్రితం సీఎం కేసీఆర్ మంత్రి పదవి ఇవ్వకుండా ఉంటే నీ రాజకీయ భవిష్యత్ ముగిసిపోయి దశాబ్ధకాలం అయ్యి ఉండేదని అన్నారు.

### -పొంగులేటి పార్టీని నాశనం చేయాలని చూశారు ..ఎంపీ వద్దిరాజు

పొంగులేటి, తుమ్మల ఇద్దరూ కూడా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలో చేరి పార్టీని నాశనం చేయాలని చూశారని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కేసీఆర్ ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకుండా స్వార్ధ ప్రయోజనాల కోసం మీరు వచ్చిన తరువాత బీఆర్ఎస్ పార్టీని గెలిపించారు అని అంటున్నారని, మీరు సొంతంగా పోటీ చేసి గెలవండి అప్పుడు మీ శక్తి యుక్తులు ప్రజలకు తెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్‌లో చేరి ఇప్పుడు ఏదో మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి, పరిపాలన, ,సంక్షేమ పథకాలు మాత్రమే గెలిపించాయని, మీ వల్ల ఒరిగిందేమీ లేదని, ప్రజలు మీ నిబద్ధత గుర్తించారని అన్నారు. మీ స్వార్ధ రాజకీయాలు గుర్తించారని, త్వరలో జరగే ఎన్నికల్లో ఖచ్చితంగా బుద్ధి చెపుతారని, ఇంట్లో కూర్చోబెడతారని అన్నారు.

### -ముఖ్యమంత్రిపై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాం .. ఎంపీ నామా

కేసీఆర్ మాట్లాడిన మాటలు 100కు 100 శాతం కరెక్ట్ అని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు మొదటి ఓటు వేసిన వ్యక్తిని నేను అని, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, నా నిబద్ధత వల్ల ఎంపీగా అఖండ మెజార్టీ సాధించానని, అది కూడా నువ్వే గెలిపించావు అని అంటున్నావని, ఇంత కంటే సిగ్గు చేటు మరొకటి ఉంటుందా అని ప్రశ్నించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో వరుస విజయాలు కూడా ముఖ్యమంత్రి పాలన, చేసిన అభివృద్ధి కార్యకర్తల కృషి ఆ విజయాలకు కారణం అన్నారు. నేను నిజాయతీతో నా రాజకీయ జీవితం కొనసాగించానని, రాజకీయాలకు రాక ముందు కూడా ప్రజలకు సేవ చేస్తూనే ఉన్న అది తెలుసుకోని మాట్లాడు అని మండిపడ్డారు.

### -దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది .. ఎమ్మెల్సీ తాత మధు

ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ .. ఈ జిల్లాలో పదవులు అనుభవించి వేరే పార్టీలోకి చేరి ఈ రోజు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది మీ వ్యవహారం అని మండిపడ్డారు. కేసీఆర్‌కు మంత్రి పదవి ఇప్పించానని నిస్సిగ్గుగా అన్నావని, అసలు కేసీఆర్‌కు నువ్వు మంత్రి పదవి ఇప్పించడం ఏంటని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నీకు మంత్రి పదవి ఎలా వచ్చిందో చెప్పమంటావా అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను దగ్గరుండి ఓడించింది మీరు కాదా అని ప్రశ్నించారు. నిన్ను ఓడించింది పొంగులేటి అని నువ్వే స్వయంగా చెప్పి ఇప్పుడు ఇద్దరూ కలిసి చెట్టపట్టలు వేసుకుని తిరుగుతున్నారని, జనాలు చూసి నవ్వుకుంటున్నారని అన్నారు.

### నా ఓటమికి పొంగులేటే కారణం : మదన్‌లాల్

వైరా నియోజకవర్గంలో నేను పోటీ చేస్తే పొంగులేటి వేరే వ్యక్తిని నిలిపి నా పరాజయానికి కారకుడు అయ్యాడని, తుమ్మలను దగ్గరుండి ఓడగొట్టింది కూడా పొంగులేటినే కానీ ఇవ్వాళ విచిత్రంగా ఇద్దరు కలవడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. కేసీఆర్‌ను అనే స్థాయి నీకు లేదని, నీ లాంటి వాళ్ళను ఉద్యమ సమయంలోనే కోకొళ్లలు చూశారని అన్నారు. ధనబలంతో ఉన్న మీరు భవిష్యత్తులో ప్రజలు గట్టిగా బెద్ది పెబుతారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. నేను 2014 తరువాత ఎమ్మెల్యే అయిన తరువాత ఏదైనా కాంట్రాక్ట్ తీసుకున్నట్టు నిరూపిస్తే ఎన్నికల నుండి తప్పుకుంటానని, అన వసరంగా తప్పుడు ఆరోపణలు చేయవద్దని హెచ్చ రించారు. ఇంతే నా మీ రాజకీయ అనుభవం, మీ రాజకీ య విజ్ఞత అంతే అని అర్థం అవుతుందని అన్నారు.

# కాంగ్రెస్ దాడిలో సీపీఎం కార్యకర్త మృతి

**బోనకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో కాంగ్రెస్ గుండాల దాడిలో మృతి చెందిన సిపిఎం కార్యకర్త ఎర్రబోయిన నాగేశ్వరరావుకు కన్నీటి వీడ్కోలు పలికారు. శనివారం ఆయన అంతిమ యాత్ర భారీ ర్యాలీగా సాగింది. నాగేశ్వరరావు అంతిమ యాత్రకు తమ్మినేని శనివారం హాజరయ్యారు. తొలుత నాగేశ్వరరావు మృతదేహానికి తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, చింతలచెరువు కోటేశ్వరరావు, విక్రం, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా నాయకులు ఎర్రా శ్రీనివాసరావు, నవీన్ రెడ్డి, మడుపల్లి గోపాలరావు, శీలం నర్సింహారావు, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, లక్ష్మీపురం ఎంపిటిసి జొన్నలగడ్డ సునీత, ఐలు రాష్ట్ర నాయకులు ఏడునూతల శ్రీనివాసరావు, పిఎన్ఎం రాష్ట్ర నాయకులు దేవేందర్ తదితరుల పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఎర్రబోయిన నాగేశ్వరరావు తన పెళ్లికి తమ్మినేని రావాలని పట్టుబడితే తాను హాజరయ్యానని, కాని నాగేశ్వరరావు అంతిమ యాత్రకు కూడా తాను హాజరు కావల్సి రావడం తనను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. కాంగ్రెస్ గూండాలు నాగేశ్వరరావును హత్య చేయడం దారుణమన్నారు. నాగేశ్వరరావు మృతి పట్ల సంతాపం, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మూర్ఖుడు, అరాచక వాదులు ఉమ్మనేని బాబు, అతని కొడుకు రమేష్‌లకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్ననాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. తండ్రి కొడుకుల అరాచకాలపై ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులను బెదిరించి ఇతర గ్రామాలనుంచి రౌడీలను తీసుకొస్తుంటే పోలీసు శాఖ ఏం చేస్తుందని ప్రశ్నించారు. భక్తి ముసుగులో కాంగ్రెస్ గూండాలు నాగేశ్వరరావుని హత్య చేశారన్నారు. నాగేశ్వరరావును హత్య చేసిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నాగేశ్వరరావుని స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పోరాటంలోకి రావాలని కోరారు. ఎర్రజెండా కుటుంబంలో పుట్టిన ముద్దుబిడ్డ నాగేశ్వరరావు అని కొనియాడారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో నాగేశ్వరరావు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశాడని కొనియాడారు. నాగేశ్వరరావు మృతదేహాన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, టిఆర్ఎస్ మండలాధ్యక్షులు చేబ్రోలు మల్లిఖార్జునరావు, సిపిఎం జిల్లా నాయకురాలు ఝాన్సీ, షేక్ మీరా సాహెబ్, షేక్ జబ్బార్, జడ్పిటిసిలు, అద్దంకి విప్లవ్ కుమార్, బానోతు కొండ, మాజీ ఎంపిపిలు తుళ్లూరి రమేష్, చిట్టుమోదు నాగేశ్వరరావు, కొమ్ము శ్రీనివాసరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, గోవిందాపురం ఎల్ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, సిపిఎం నాయకులు కల్యాణపు శ్రీనివాసరావు, వల్లకొండ సురేష్, కల్యాణపు బుచ్చయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నుంచి సిపిఎం శాఖా కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల బాధ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### భారీర్యాలీగా అంతిమయాత్ర

ఎర్రబోయిన నాగేశ్వరరావు అంతిమ యాత్ర భారీ ర్యాలీగాసాగింది. ఈ అంతిమ యాత్రకు రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి సిపిఎం నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ అంతిమ యాత్ర సుమారు నాలుగు గంటల పాటు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. మృతదేహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో ఉంచారు. గోవిందాపురం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు ఎర్ర షర్టులు, మహిళలు ఎర్రచీరలు ధరించి అంతిమయాత్రలో కవాతు నిర్వహిస్తూ పాల్గొన్నారు.

### ఎర్రబోయిన నాగేశ్వరరావుకు లింగాల కమల్ రాజు నివాళి

మండలంలోని గోవిందాపురం(ఎల్)లో సిపిఎం కార్యకర్త యర్రబోయిన నాగేశ్వరరావు భౌతికకాయాన్ని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సందర్శించి, మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. బిఆర్ఎస్ మండల కమిటీ సభ్యులు నివాళ్లరించి సంతాపం తెలిపారు.

# కాంగ్రెస్‌లో కష్టపడే వాళ్లకు న్యాయం లేదు

కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ఆమె భావోద్వేగంతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ఇస్తే ఇంటింటికి తిరిగి రైతులకు వివరించామన్నారు. డిజిటల్ సభ్యత్వం నమోదులో రాష్ట్రంలోనే కూసుమంచి మండలం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఎస్సి, ఎస్టి డిక్లరేషన్ నుంచి మొన్న ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు తీసుకెళ్లానని అన్నారు. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశానని ఆమె వివరించారు.

### పార్టీ కోసం కష్టపడి పని చేసింది ఎవరు?

కరోనా సమయంలో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేసుకుంటూ గత నాలుగేళ్లుగా పార్టీ కోసం పని చేశా. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తాను, రాయల నాగేశ్వరరావు కష్టపడి చేశామని, పోటీ అంటూ ఉంటే తనకు,రాయలకు మధ్యే ఉండాలన్నారు. కానీ కొత్తగా



పార్టీలోకి వచ్చిన వారికి టిక్కెట్ కేటాయించడం ఎంతవరకు సబబు అని నిలదీశారు. సర్వే ప్రకారం టిక్కెట్ కేటాయిస్తామని చెపితే సంతోషించామని, కాని ఇప్పటి వరకు పార్టీలో కనపడని వాళ్లకు, పార్టీ కోసం సేవ చేయని వాళ్లకు ఏ సర్వే ఆధారంగా సీటు కేటాయించారో తెలపాల న్నారు. మహిళా నాయకురిలా ఉన్న తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళా నాయకురాలిగా పార్టీలో ఎదగకూడదా, ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడే అర్హత లేదా అని ప్రశ్నించారు.

### పార్టీలోనే ఉండి పోరాటం చేస్తా

పార్టీ మారాల్సిన అవసరం తనకు లేదని మాధవిరెడ్డి స్పష్టం చేశారు. పార్టీలో ఉంటూ న్యాయ పోరాటం చేస్తానని, ఎన్నికలకు ఇంకా సమయం ఉందని, అప్పటి వరకు చేయగలిగిందని చేస్తానని అభిమానులకు ధైర్యం చెప్పారు.

### కార్యకర్తల కోసం నిలబడతా..

మీరు లేకుంటే మేము ఏమి కావాలని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారని కొత్తగా వచ్చిన వారు వారి అనుచరులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని, సగటు కార్యకర్త ఆవేదన తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన అభిమానుల మాట ఇచ్చారు. టిక్కెట్ రాలేదని ఎక్కడికి పోనని, మీరే నా బలం, ఒంటరిగానైనా మీ కోసం నిలబడతా అని ప్రమాణ పూర్వకంగా మా ఇస్తున్నా, చివరి వరకు మీకోసం నిలబడతా అని మాట ఇచ్చారు. తనపైన ఇంత అభిమానం చూపిస్తున్న ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు.

### కన్నీళ్లు పెట్టుకున్న మహిళలు

ఎంతో కష్టపడి పని చేసినా టిక్కెట్ రాకపోవడంతో రామసమఆయ మాధవిరెడ్డి వెక్కివెక్కి ఏడ్చారు. మాధవిరెడ్డి కన్నీళ్లు పెట్టుకోవడంతో సమావేశానికి హాజరైన మహిళలు కూడా కన్నీళ్లు పెట్టకున్నారు. ఈ సందర్భంగా ఆమెను ఓదార్చిన మహిళలు ఆమెకు మద్దతుగా నిలుస్తామన్నా, ఆమె ఏ నిర్ణయం తీసుకున్నా ఆమె వెంట నడుస్తామని మాట ఇచ్చారు.

# మనోహరంగా శబరిస్మృతియాత్ర

శబరి స్మృతియాత్ర నేత్రనందపర్వంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో శనివారం గిరిజనులు వారి సంప్రదాయ వేషధారణలతో భద్రాద్రికి తరలి వచ్చి రామయ్యను దర్శించుకున్నారు. తమ వెంట తీసుకువచ్చిన అటవీ ఫలములు, పుష్పాలను భద్రాద్రి రామయ్యకు సమర్పించారు. ఉదయం 7 గంటలకు చిత్రకూట మండపం వద్ద శ్రీవాల్మీకిమూర్తి వద్ద నుండి శబరి స్మృతి, శ్రీరామ పూజానంతరం స్మృతి యాత్ర ప్రారంభించారు. ముందుగా గిరిజనులు తమ సాంస్కృతిక నృత్యాలతో భద్రాద్రికి రావడం చూపరులను మరింత ఆకట్టుకుంది. వీరి రాకతో సందడి వాతావరణం నెలకొంది. భద్రగిరి చుట్టూ మూడు సార్లు గిరిప్రదక్షణ నిర్వహించి ఆలయంలోకి ప్రవేశించారు. గిరిజనులు తమ వెంట తీసుకువచ్చిన అటవీ పుష్పాలు, ఫలాలు, పత్రాలతో గిరిజన మహిళలు చిత్రకూట మండపం వద్దకు చేరుకుని దేవస్థాన అర్చక స్వాములకు మేళతాళాల నడుమ వాటిని అందజేశారు. 8.30 చిత్రకూట మండపంలో సహస్ర నామార్చన అనంతరం గిరిజన భక్తులతో కలిసి స్వామి వారి నిత్యకళ్యాణోత్స వాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పుష్పార్చన నిర్వహించారు. పలు రకాల ఫలాలను స్వామివారికి నివేదన చేశారు. నివేదన అనంతరం పూజ చేసిన పుష్పాలను, శబరి స్మృతియాత్ర లడ్డూ ప్రసాదాన్ని గిరిజనులకు అందజేశారు. దేవస్థానం అధికారులు గిరిజనులందరికి ఉచిత వసతి, భోజన సదుపాయాన్ని కల్పించారు.

# కందాళ నాకు సరిరారు.. దమ్ముంటే నువ్ పోటీ చెయ్

మీ అభ్యర్థి కందాళ తనకు సరిరారని ప్రజా తీర్పు కోరదలచుకుంటే సీఎం కేసీఆర్ పాలేరులో తనపై పోటీ చేయాలని సవాల్ విసిరారు. నాకు కాంట్రా క్టులు ఇచ్చినట్లు కేసీఆర్ మాట్లాడారని ఈ విషయంలో ఏ ప్రమాణానికైనా సిద్ధమని అన్నారు. ఏ గుడికి వెళ్దామో చెప్పాలి.. నేను వస్తాను భగవంతుడి సమక్షంలో నాకు కాంట్రాక్టులు ఇచ్చినట్లు ప్రమాణం చేయాలన్నారు. తమకు వ్యాపారాలు, వ్యవసాయం ఉందన్నారు. కష్టపడి వ్యాపారం చేసి ట్యాక్స్‌లు కట్టి మిగిలిన సొమ్ము మాత్రమే మేము రాజకీయాల్లో ఖర్చు చేస్తున్నామని, మరి కేసీఆర్ ఎలా డబ్బు సంపాదించి రాజకీయాలు చేస్తున్నారో తెలియజేయాలన్నారు. ఆయన ఇండస్ట్రియలిస్టా, ఆయన నాన్న,తాత ఇండస్ట్రియలిస్టులా అని ప్రశ్నించారు. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన ప్రజాధనంతో రాజకీయాలు చేసే కేసీఆర్ మీరు ఏ వ్యాపారం చేసి లక్షల కోట్లకు అధిపతులయ్యారో చెప్పాలన్నారు. ఈ మధ్య ఎక్కడో మీటింగ్‌లో ప్రజలు ఓడగొడితే రెస్ట్ తీసుకుంటాం అన్నారు. ఇప్పటి వరకు మీరు చేసింది అదే కదా. ఈ ఎన్నికల్లో ప్రజలు పూర్తి రెస్ట్ ఇస్తారన్నారు. ప్రజాస్వామ్యానికి నిర్వ చనం అసలు కేసీఆర్‌కి తెలుసా అని ప్రశ్ని ంచారు. మీ ప్రక్కన ఉన్నా యన 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో గెలిస్తే మీ వద్ద ఉన్న ఎమ్మెల్యేలు సరిపోరని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా 2018 ఎన్నికల్లో మీరు ఆయనకు టికెట్ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన సొమ్ముతో భారత రాజకీయాలంటూ అధికారం, డబ్బు మదంతో విర్రవీ గుతున్నది మీరు కాదా అని పొంగులేటి ప్రశ్నించారు. అలాంటి వారికి ప్రజా స్వామ్యం అనే పదం పలికే హక్కు ఉందా అని ఎద్దేవా చేశారు. మాది మొదటి నుండి వ్యాపారస్తుల కుటుంబమే అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

# రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

## -విషాదంలో మొండికుంట గ్రామస్తులు

*అశ్వాపురం,అక్టోబర్28,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవద్ద శుక్రవారం సాయంత్రం 6.20గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులను ట్రాక్టర్ మృత్యురూపంలో కబలించిన విషయం పాఠకులకు విదితమే. ఈ ప్రమాదంలో సౌమ్యులుగా, స్నేహానికి, అన్నదమ్ముల అనుబంధానికి మారుపేరుగా నిలిచే ఇద్దరు యువకులు మృత్యుచెందడంతో మొండికుంట మూగబోయింది. మొండికుంటకు చెందిన కందిమళ్ళ కృష్ణారెడ్డి,నిర్మల దంపతుల కుమారుడు శ్రీధర్‌రెడ్డి(37)ఎడ్ల వెంకటరెడ్డి,ఉపేంద్ర దంపతుల కుమారుడు సంతోష్‌రెడ్డి(34)ఇరువురు మంచి స్నేహితులుగా,స్వంత అన్నదమ్ములకన్నా మిన్నగా ఎంతో అన్యోన్యంగా కలసిమెలసి వుండేవారు. శ్రీధర్‌రెడ్డి మొండికుంటలో మీసేవ నిర్వహిస్తూ,మనం దినపత్రిక విలేకరిగా పని చేస్తుండగా,సంతోష్‌రెడ్డి కేటీపీఎస్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. దేహధారుఢ్యంలోను ఇరువురు ఆజానుబాహులుగా,జీవితంలోను ఇరువురి భావసారుప్యం ఒకే రీతిలో వుండటంతో ఇరువురి




మధ్య అన్యోన్యత పెరిగింది. శ్రీధర్‌రెడ్డికి వివాహమై ఒక పాప వుండగా,భార్యభర్తల మధ్య సఖ్యత లేక భార్య పుట్టింటివద్ద వుంటోంది. కోర్టు ద్వారా విడాకులకు ప్రయత్నిస్తున్నారు. సంతోష్‌రెడ్డి భార్యతో లీగల్‌గా విడాకులు తీసుకొని, మరో పెళ్ళికి సన్నద్ధమవుతున్నాడు. అందులో భాగం గానే దుస్తులు కొనేందుకు శుక్రవారం సాయం త్రం మొండికుంట నుండి భద్రాచలం బయలుదేరిన 5నిమిషాల వ్యవధిలోనే బైక్‌పై వెళ్తున్నవారిని ట్రాక్టర్ ఢీ కొనడంతో సంతోష్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా,శ్రీధర్‌రెడ్డిని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభిస్తుండగా మృతిచెందాడు. శనివారం నిర్వహించిన మృతుల అంత్యక్రియలకు మొండికుంట నుండి వైకుంఠధామంవరకు జనాలు బారులు తీరారు.

**మృతులకు పలువురి నివాళులు..**

రోడ్డుప్రమాదంలో యువకుల మరణవార్త తెలుసుకున్న ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు,మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య,అశ్వాపురం ప్రెస్‌క్లబ్ సభ్యులు,ఎంపీపీ ముత్తినేని సుజాత,జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, మొండికుంట సర్పంచ్,ఉపసర్పంచ్‌లు మద్రి మల్లారెడ్డి,మేడవరపు సుధీర్,ఎంపీటీసీ కమటం నరేష్,సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ పార్టీ మణుగూరు సబ్‌డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్‌రెడ్డి,ప్రజాప్రతినిధులు,అన్ని రాజకీయపార్టీల నాయకులు మృతుల భౌతిక దేహాలను సందర్శించి నివాళులు అర్పించి,వారి కుటుంబసభ్యులను ఓదార్చారు.

# సీట్ల ఖరారుపై నెలకొన్న ఉత్కంఠ

**-కుదిరిన కాంగ్రెస్, వామపక్షాల పొత్తు -సీట్ల ప్రకటనే తరువాయి**
**-కొనసాగుతున్న రాజీనామాల పరంపర -ఊపందుకున్న పార్టీల్లో చేరికలు**

*ప్రభాతవార్త సూర్యాపేట:*

కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ ఎన్నికల పోటీ చేసే అభ్యర్థులకు సంబందించి రెండు జాబితాలు ప్రకటించినప్పటికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే సూర్యాపేట, తుంగతుర్తి, మిర్యాలగూడ స్థానాల్లో పోటీచేసే అభ్యర్థులను ప్రకటించక పోవడంతో ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది. సహనం కోల్పోవాల్సిన పరిస్థితి ఏర ్పడింది. ముఖ్యంగా జిల్లా కేం ద్రమైన సూర్యాపేట నియోజకవర్గం నుండి మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపిసిసి ప్రచార కార్యదర్శి పటేల్ రేమేష్‌రెడ్డిలు టిక్కెట్ సాధించేందుకు తీవ్రంగా పోటీపడుతున్నారు. దీంతో పార్టీ అదిష్టానం కూడా అభ్యర్థి ఖరారులో ఆచితూచి వ్యవహరిస్తుంది. వీరి ఇరువురు తీవ్రస్థాయిలో టిక్కెట్‌కు కొద్ది రోజులుగా ప్రయత్నిస్తున్నారు. రెండవ జాబితాలో తప్పనిసరిగా ప్రకటిస్తారని ఎదురుచూసిన వారికి నిరాశే ఎదురైంది. వారికి ఉన్న పలుకుబడిని ఉపయోగించి కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ సభ్యులపై ఒత్తిడి తెస్తుండటంతో టిక్కెట్ ఖరారులో జాప్యం జరుగుతుందనే ప్రచారం జరుగుతుంది. ఇరువురిలో ఎవ్వరికి టిక్కెట్ కెటాయించిన సమన్వయపర్చక పోతే ఎన్నికల్లో నష్టం జరిగే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో పార్టీ అదిష్టానం అన్ని కోణాల్లో ఆలోచిస్తుంది. ఇప్పటికే సూర్యాపేటలో బిఆర్ఎస్ నుండి మం త్రి జగదీశ్వర్‌రెడ్డి, బిఎస్‌పి నుండి వట్టే జానయ్య పోటీలో నిలిచారు. ప్రచారం కూడా ముమ్మరం చేశారు. హ్యాట్రిక్ సాధించాలని అభివృద్ధి మంత్రంతో ప్రచారం చేస్తున్న జగదీశ్వర్‌రెడ్డికి గట్టిపోటీ ఇవ్వాలంటే కాంగ్రెస్ నుండి కూడా సమర్థవంతమైన అభ్యర్థిని నిలబెట్టి అంతా ఐక్యంగా పనిచేయాల్సి ఉంటుంది. అభ్యర్థిని ఖరారు చేయడంలోనే జాప్యం జరిగితే ఆ తరువాత ఏర్పడే సమస్యలు పరిష్కరించేదేలా అనే సందేహం కాంగ్రెస్ అశావాహుల్లో , పార్టీశ్రేణుల్లో నెలకొంది. తుంగతుర్తి నియోజకవర్గం నుండి అద్దంకి దయాకర్‌తో పాటు మరికొందరు టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. దయాకర్‌కు టిక్కెట్ ఖరారు కావచ్చని ప్రచారం జరుగుతున్నప్పటికి జాప్యం జరుగుతుండటంతో ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈనెల 27న కాంగ్రెస్‌లో చేరిన మోత్కుపల్లి నర్సింహులు తుంగతుర్తి టిక్కెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. మొదటి నుండి పార్టీని అంటిపెట్టుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారిక టిక్కెట్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న అశావాహులు అంటున్నారు. మునుగోడు టిక్కెట్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఇచ్చినట్లుగానే తుంగతుర్తి తెరపైకి కొత్తవారిని ప్రవేశపెడుతారా అనేది చర ్చనీయాంశం అయింది. ఒక్కటి రెండు రోజుల్లో ఈరెండు నియోజకవరా ్గలపై స్పష్టత వచే ్చ అవకాశం ఉంది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ వామపక్షాల పొత్తు కుదిరిన నేపథ్యంలో సిపిఎం, సిపిఐకి చెరో రెండు సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ నిర్ణయించింది. పొత్తుల నేపథ్యంలో మిర్యాలగూడ ఎట్టి పరిస్థితుల్లో సిపిఎంకు ఇవ్వక తప్పదు. దీంతో పాటు ఖమ ్మం జిల్లా వైరా కూడా సిపిఎం కెటాయించనున్నారు. సిపిఐకి కొత్తగూడెం, చెనూ ్నర్ నియోజకవర్గాలను కెటాయించేందుకు కాంగ్రెస్ నిర్ణయించినట్లు సమాచారం. మునుగోడు ఇవ్వాలని సిపిఐ పట్టుబట్టినప్పటికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఇవ్వడంతో సిపిఐ పెట్టుకున్న ఆశలు నీరుగారాయి. వామపక్షాల ప్రాబల్యం ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలో ఎక్కువగా ఉంది. దీంతో నాలుగు సీట్లు కెటాయించి రాష్ట్రంలో మిగిలిన నియోజకవర్గాల్లో కూడా వామపక్షాల్లో పొత్తు కొనసాగిస్తే లబ్ధిపొందవచ్చు అనే ఆలోచనతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది. ప్రతి నియోజకవర్గంలో కొంత మేరకు వామపక్షాల ఓటు బ్యాంక్ ఉన్నందున కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రయోజనం కలగనుంది. కాంగ్రెస్, వామపక్షాల పొత్తు సీట్ల కెటాయింపు ఖరారు అయినప్పటికి ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ నవంబర్ 3 నుండి ప్రారంభం కానున్నందున ఈలోపే సీట్లు ఖరారు చేసి అసమ్మతి వాదులను బుజ్జగించే చర్యలు చేపట్టేందుకు కాంగ్రెస్ సమాయత్తమవుతుంది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభకానున్న నేపథ్యంలో రాజీనామాల పరంపర కొనసాగుతుంది. అసంతృప్తి, అసమ్మతి వాదులు ఆయా పార్టీలను వీడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరి వెంటనే టిక్కెట్ సాధించారు. అదేవిధంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సిం హులు, నేతి విద్యాసాగర్, కపిలవాయి దిలీప్‌కుమార్ కాంగ్రెస్ తీర్థంపుచ్చుకున్న సంగతి తెలిసిందే. రోజురోజుకు చేరికల పర్వం తీవ్రమవుతుంది. కోదాడ మాజీ ఎమె ్మల్యే వేనేపల్లి చందర్‌రావుతో పాటు ఆయన వరీ ్గయులు కూడా కాంగ్రెస్‌లో చేరారు. హుజూర్‌నగర్, నేరెడుచర్ల, గరిడెపల్లి, మఠంపల్లి మండలాల్లో కూడా పలువురు నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్, బిజెపి పార్టీల్లో చేరారు. సూర్యాపేటలో బిజెపి సీనియర్ నాయకులు అయోధ్య మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. మునుగోడులో రాజగోపాల్‌రెడ్డికి టిక్కెట్ ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వంతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తానని ఆయన ప్రకటించారు. గత 15నెలలుగా కాంగ్రెస్ పార్టీ జెండాను పట్టుకుని పార్టీ పటిష్టతకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న తనకు టిక్కెట్ ఇవ్వక పోవడం అన్యాయమని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉన్నందున ఆయా పార్టీల్లో చేరికలు మరింత పెరగనున్నట్లు రాజకీ య పరిశీలకులు భావిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ మూడు స్థానాలు, బిజెపి 8స్థానాల్లో

## నేరాలు-దారుణాలు

### డెంగ్యూతో యువ డాక్టర్ మృతి




*ఖమ్మం రూరల్, అక్టోబర్ 28, ప్రభాత వార్త*

ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్‌రోడ్డుకు చెందిన సిపిఐ కార్యకర్త మాదారపు సైదులు పెద్దకుమారుడు ఎండి జనరల్ మెడిసన్ సెకండియర్) వైద్య విద్య అభ్యసిస్తున్న మాదారపు గోపి (27) డెంగ్యూ జ్వరంతో శనివారం మృతి చెందారు. మూడు రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. తలకు డెంగ్యూ జ్వరం వ్యాప్తి చెందిన బ్రెయిన్‌లోకి నీరు చేరడంతో మృతి చెందాడు. చేతికొచ్చిన కుమారుడిని కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఇంటికి చేరిన భౌతికకాయాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. నివాళ్లర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, నాయకులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, దండి రంగారావు, వెంపటి సురేందర్, మామిండ్ల శంకరయ్య, మద్దినేని రమేష్, పారుపల్లి ప్రేమ్ చంద్, కోట శ్రీనివాస్ రెడ్డి, వెంపటి రాము, బూరెల రాము, లగిశెట్టి రమేష్, నంద్యాల ఆదినారాయణ, పోడేటి రాఘవరావు, తదితరులు ఉన్నారు.

### ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



*పినపాక, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పాయం వెంకటేశ్వర్లును ప్రకటించిన నేపథ్యంలో పాయం వెంకటేశ్వర్లు గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు పాయం సమ్మక్క, మండల ఉపాధ్యక్షుడు కొంబత్తిని శ్రీను, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె. మదార్ సాహెబ్, ఎస్‌టి సెల్ అధ్యక్షులు కొమరం రమేష్, రైతు కిసాన్ జిల్లా డైరెక్టర్ కొమరం రాంబాబు, మాజీ ఎంపిపి పడిగ నాగయ్య, ఉడుముల రవీందర్ రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, పరిమి వెంకటేశ్వరరావు, కస్తూరి లింగయ్య, సురెడ్డి తిరుపత్తిరెడ్డి, కొండేరు పుల్లయ్య, సతీష్, శ్రీను, కొమరం వెంకటేశ్వర్లు, నవాతి శ్రీను, కొమరం రాములు, తోలేం అర్జున్, సమ్మయ్య, నరేంద్ర, కొడాలి కృష్ణ, పడిగ వీరబాబు, కిశోర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### బీఎస్పీ పార్టీ నుండి ఆలెం కోటి బహిష్కరణ

**-పార్టీ జిల్లా క్రమశిక్షణ కమిటీ**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :*

బీఎస్పీ పార్టీ నుండి పినపాక నియోజకవర్గ ఇంచార్జి ఆలెం కోటిని బహిష్కరించినట్లు ఆ పార్టీ జిల్లా క్రమశిక్షణ కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. గత కొంత కాలంగా పార్టీ ప్రతిష్టకు బంగం కలిగేలా వ్యవహరిస్తూ కార్యకర్తల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన పని తీరు అభ్యంతరకరంగా ఉన్న కారణంగా ఆలెం కోటిని బహుజన సమాజ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం, పినపాక నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతల నుండి తొలగిస్తున్నట్లు, పార్టీకి ఆలెం కోటికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఇది పార్టీ జిల్లా క్రమశిక్షణ కమిటీ తీసుకున్న నిర్ణయం దీనికి అందరూ కట్టుబడి ఉండాలని ప్రకటనలో తెలిపారు.




# తిరిగి గులాబీ గూటికి వెంకటాపురం మండల సర్పంచ్‌లు, కార్యకర్తలు

## -పార్టీ కండువా కప్పి

## సాదరంగా ఆహ్వానించిన డా.తెల్లం

భద్రాచలం, (ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ నుండి అక్టోబర్ 25వ తేదీన కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సమక్షంలో చేరిన వెంకటాపురం మండల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శనివారం భద్రాచలం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు సమక్షంలో గంప రాంబాబు, దర్ర దామోదర్‌రావు, గూడపాటి శ్రీనుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి డా.తెల్లం వెంకట్రావు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ .. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సోదరుడు అయిన ముత్తయ్య వర్ధంతి కార్యక్రమం అని పాత పరిచయంతో వెళ్తే బలవంతంగా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం జరిగిందని, అది ఇష్టం లేక ఒక జడ్పీటీసీ తప్ప అందరూ తిరిగి తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో బెస్తగూడెం పంచాయతీకి చెందిన సర్పంచ్ చిడెం లాలిబాబు, కార్యకర్తలు రామెళ్ళ మోహన్‌రావు, పడిగల రామారావు, బేగ సాంబశివరావు, గుండారపు మల్లికార్జున్‌రావు, గుండారపు సత్యం, బట్ట ఏడుకొండలు, రామటెంకి జానకిరావు, రాచపల్లి పంచాయతీకు చెందిన సర్పంచ్ సొర్ల సమ్మయ్య, కార్యకర్తలు సొర్లం ఆదినారాయణ, సొర్లం దారయ్య, సొర్లం నరేష్, సొర్లం రాము, చెరుకూరి రాంబాబు, మడకం పాపారావు, ఇర్ప పెంటయ్య, పద రమేష్, మొర్రవాణి గూడెం పంచాయతీకు చెందిన సర్పంచ్ మడకం సారయ్య, కార్యకర్తలు బొల్లె దేవుడు, బొల్లె రమేష్‌లు ఉన్నారు.




# చంద్రగ్రహణం వల్ల పర్ణశాల దేవాలయం మూసివేత

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం చంద్రగ్రహణం సందర్భంగా శనివారం నాలుగు గంటలకు దర్శనాలు నిలిపివేసి ఆలయం తలుపులు మూసివేశారు. చంద్రగ్రహణం వలన శనివారం నాలుగు గంటల వరకు భక్తులకు స్వామి వారి దర్శనాన్ని ఆలయ అధికారులు జరిపించారు. అనంతరం ఆలయ తలుపులు మూసివేశారు. తిరిగి ఆదివారం ఉదయం 5 గంటలకు ఆలయం తలుపులు తీసి ఆలయ సంప్రోక్షణ నిర్వహించి స్వామివారికి తిరువారాధన, మూలవరుల అభిషేకం, ఉత్సవతిరుమంజనం, స్వామి వారి ఆరగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనం జరిగేలా దేవాలయ అధికారులు చర్యలు చేపట్టారు.

# విద్యార్థులకు డిజిటల్ ద్వారా విద్యాబోధన

## -టీచర్స్ పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లో

## తెలిపిన హెచ్.ఎం ఏ.వీ.రామారావు

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :

దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యకోసం డిజిటల్ టీవీ ద్వారా విద్యాబోధన చేయుటకు ప్రభుత్వం ఆదేశించిందని దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంకేతిక విద్యబోధన, విద్యార్థులకు అందించనున్నట్లు దుమ్ముగూడెం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఏ.వీ.రామారావు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. పాఠశాలలో శనివారం పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం.ఏవీ రామారావు మాట్లాడుతూ .. రానున్న రోజుల్లో విద్యార్థులు ఉన్నత చదువులు చదవడం కోసం ఇతర రాష్ట్రాల్లో చదువుకోవడానికి వెళ్ళే విద్యార్థులు మైగ్రేషన్ సర్టిఫికేట్‌కు సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి ఆధార్‌కార్డ్ మాదిరిగా మరో గుర్తింపు కార్డ్ పెన్ కార్డ్ (పర్మినెంట్ ఎడ్యుకేషన్ కార్డ్) త్వరలో ప్రతి విద్యార్థికి తల్లిదండ్రుల అనుమతి మేరకు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు చదువు కోసం డిజిటల్ విద్యా భోధన ద్వారా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందని, అందుకు గాను పాఠశాలలో సుమారు రూ.18లక్షలు వెచ్చించి మూడు టీవీలను ప్రభుత్వం అందించిందని, అట్టి టీవీల ద్వారా రానున్న రోజుల్లో డిజిటల్ విద్యాబోధన విద్యార్థులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. దసరా సెలవుల అనంతరం జరిగిన పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశంలో విద్యార్థుల యొక్క ప్రగతిని తల్లిదండ్రులకు వివరించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను వచ్చే నెల 3వ శనివారం సమావేశానికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎంసీ సభ్యులు షేక్ హుస్సేన్‌అహ్మద్, సరిత, గ్రామస్తులు కొత్తూరి సీతారామారావు, టీచర్లు లక్ష్మణ్, సత్యనారాయణ, రామకృష్ణ, శర్మ, కోటేశ్వరి, రజిని, సరోజిని, పలువురు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

## -రేగా గెలుపే అంతిమ లక్ష్యం

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త :



ప్రతి ఒక్క సోషల్ మీడియా కార్యకర్త సైనికుడలా పనిచేయాలని, రేగా గెలుపే అంతిమ లక్ష్యమని, బీఆర్ఎస్ గెలుపునకు కంకణబద్ధులై శ్రమించాలని, రాబోవు ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయమని, పినపాకలో రేగన్న గెలుపు నల్లేరు మీద నడకేనని సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి అన్నారు. బూర్గంపహాడ్ మండలం సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం శనివారం సారపాకలోని బిఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బూర్గంపహాడ్ మండలంలో ఉన్న 57 బూత్‌లలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా బూత్ స్థాయి అధ్యక్షులను, మండల స్థాయిలో సమన్వయకర్తలర నియమించడం గుర్చి సోషల్ మీడియా మండల బాధ్యతలతో చర్చించారు, అనంతరం కర్నే మురళి మాట్లాడుతూ..పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సూచనల మేరకు బూర్గంపహాడ్‌లో సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పినపాకలో రేగన్న గెలుపే లక్ష్యంగా శ్రమించాలన్నారు. పినపాక నియోజకవర్గంలో రేగా కాంతారావు చేసిన అభివృద్ధి పనులపై ప్రతి గడపకూ చేరేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. అందుకు మండలంలో పూర్తి స్థాయిలో సోషల్ మీడియా కమిటీలను నియమించాలని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియాదే కీలక పాత్ర ఉంటుందని, పూర్తి స్థాయిలో బూత్ లేవల్‌లో కమిటీలను ఏర్పాటు చేసి తర్వాత మరోమారు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక టౌన్ ప్రెసిడెంట్ ఎండి సోహెల్ పాషా, బూర్గంపహాడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణోత్ శ్రీను, మండల నాయకులు సాయిబాబా, సోషల్ మీడియా మండల అధ్యక్షులుల గంగపురి చంద్రశేఖర్, సోషల్ మీడియా వారియర్స్ మహేష్, వెంకటేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వాగె

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను దుమ్ముగూడెం మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు వాగె వెంకటేశ్వరరావు శనివారం హైద్రాబాద్‌లోని ఎన్‌టీఆర్ భవన్‌లో కలిశారు. భద్రాచలం తెలుగుదేశం పార్టీ టిక్కెట్‌ను వాగె వెంకటేశ్వరరావు ఆశిస్తున్నాడు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ పరిస్థితిపై రాష్ట్ర అధ్యక్షుడికి వివరించారు. వచ్చే ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ నుండి టీడీపీ తరుపున అభ్యర్థిని నిలబెడితే గెలుపు అవకాశాలు ఉన్నాయని ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్‌కు వాగె వెంకటేశ్వరరావు తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులతో ఆత్మీయ సమావేశం

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త :



పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు బట్ట విజయ గాంధీ కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులతో మండల పరిధిలోని పోలవరం గ్రామంలో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఆశించి టికెట్ రాకపోవడంతో ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో తన స్వగ్రామమైన పోలవరంకు చేరుకుని సంఘీభావం తెలిపారు. వారితో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న, జరగబోయే రాజకీయ సమీకరణాలపై ప్రజలు, అభిమానులు ఆమోదం మేరకు త్వరలోనే తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని తెలియజేశారు. తాను తీసుకునే నిర్ణయానికి అందరూ సహకరించాలని నియోజకవర్గంలో మార్పు అనేది మన ద్వారా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి పుట్టినరోజు వేడుకలు

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని మోతే పట్టినగర్ సమీపంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల దగ్గర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు, ఆ పార్టీ నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్యలు హాజరై కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు పూర్తి వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణా రెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి, గుజ్జు క్రాంతి రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షురాలు మహిమూద్ ఖాన్, రాజు, నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.



# హైస్కూల్‌లో నీటిశుద్ధికేంద్రం ప్రారంభం

## -'తానా' సేవలను అభినందించిన ఎంఇవో

మధిర,అక్టోబర్28(ప్రభాతవార్త

మండల పరిధిలోని మాటూరు ఉన్నతపాఠశాలలో తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన తాగునీటిశుద్ధి కేంద్రాన్ని శనివారం సామినేని ఫౌండేషన్ సభ్యులు సామినేనిరవి, నాగేశ్వరరావు,ఎంఇవో వై.ప్రభాకర్, హెచ్ఎం శ్రీహరి సంయుక్తంగా ప్రారంభించారు. ఎంఇవో మాట్లాడుతూ సామాజికసేవా కార్యక్రమాలలో బాగంగా ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులకు స్టేషనరీ,సైకిల్‌లు,ల్యాప్‌ట్యాప్‌లు, పాఠశాలకు అవసరమైన కుర్చీలు,బెంచీలు,దివ్యాంగులకు ట్రైసైకిల్‌లను అందిస్తూ వస్తున్నారన్నారు.



విద్యార్థుల కోసం తాగునీటిశుద్ధికేంద్రాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. దేశానికి భావిభారత పౌరులను మానవవ నరులను అందించే విద్యాలయాలల్లో అవసరమైన సౌకర్యాల కల్పన ద్వారా తమ ఆశయ సంకల్పం కొంత నెరవేరిందన్నారు. యార్లగడ్డశశాంక్,అంకంప్రవీణ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్

నల్లగొండ,అక్టోబర్28(ప్రభాతవార్త

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్ అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై నల్లగొండలో కెపిఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దేవరకొండలో ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణా కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజున ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని, నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉంటే పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ ్చని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో పాటించాల్సి న విధులపై ఎన్నికల కమీషన్ అందించే పుస్తకాలను, ఇతర మెటీరియల్‌ను సంపూర్ణంగా చదవాలని, ముఖ్యమైన సెక్షన్లు, నిబంధనల ప్రకారం విధులు నిర్వహిస్తే ఎలాంటి ఇబ ్బందులు ఎదురుకావని అన్నారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలో పాటించాల్సి న నిబంధనలు, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్‌లను సీల్ చేయడం, ఈవిఎంలు, వివిప్యాట్‌ల ఉపయోగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నిర్ధేశిత ప్రోపార్మా సమర్పించడం, మాక్ పోలింగ్ నిర్వహణ, ఈవిఎంలు రీప్లేస్ చేస్తే సెక్టర్ అధికారులకు సమాచారం అందించి రికార్డు చేయాలని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న పిఓ, ఏపిఓలకు రెండవ శిక్షణా కార్యక్రమంలో ఫారం 12 పోస్టల్ బ్యాలెట్ అందజేయడం జరుగుతుందని, మూడవ విడత శిక్షణలో విధులు నిర్వహిస్తున్న చోట పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేసిన బాక్స్‌లో వేయాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో ఎదురైన సమస్యలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అవి పునరావృతం కాకుండా వాటి నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్త చర్యలపై చర్చించాలని, ఎన్నికల సమయంలో ఎన్నికల కమీషన్ నూతన సూచనలు ఆదేశాలు జారీ చేస్తుందని వాటిని పాటించేందుకు తీసుకోవాల్సి న చర్యలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి రవి, శ్రీరాములు, తహాశీల్దార్లు, శిక్షణ జిల్లా నోడల్ అధికారి రాజ్‌కుమార్, నియోజకవర్గ శిక్షణా నోడల్ అధికారి కత్తుల అరుందతి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు తరాల పరమేష్, సోమయ్య, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు

## బ్రేక్ ఇన్‌స్పెక్టర్ వెంకట పుల్లయ్య

సత్తుపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త:

నిత్య జీవితంలో మావన తప్పిదాల మూలంగే రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతో విలువైన ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని

తద్వారా వారి పై ఆధారపడిన కుటుంబాలెన్నో రోడ్డున పడుతున్నాయని సత్తుపల్లి మోటార్ వెహికిల్ బ్రేక్ ఇన్స్‌పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య అన్నారు. సత్తుపల్లి ప్రాంతీయ కార్యాలయంలో వాహన యజమానులకు ప్రమాదాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో జరిగే రోడ్డు ప్రమాదాలు తద్వారా వాటిని నివారించే మార్గాలను ఆయన వాహనాల యజమానులకు క్షుణ్ణంగా వివరించారు. ప్రతి వాహనదారుడు ఇంటి నుండి బయలు దేరేటప్పుడు తన, మన కుటుంబీలు తనపై ఆధారపడి ఉన్నారని ఆలోచనతో వాహనాలను అతి జాగ్రత్తగా నడపాలని, ఏ మాత్రం అజాగ్రత్త వహించినా వాహనాలు నడిపితే ఎంతో విలువైన ప్రాణాలు మృత్యువాత పడతాయన్నారు. కాలం ఎంతో విలువైందని, ప్రాణం అంతకన్నా విలువైందన్న సంగతి వాహనదారుడు గుర్తించి వాహనం నడపాలని, ఎక్కువుగా అనారోగ్యంగా ఉన్నవారికంటే ఆరోగ్యవంతంగా ఉన్నవారే మృత్యువాత



పడుతున్నారని ఆయన అన్నారు. ప్రమాదాలు జరగడానికి కల కారణాలను ఆయన వివరించారు. రోడ్డు దాటే టప్పుడు అ టూ ఇటూ చూడాలని, రోడ్డు ఎక్కే టప్పుడు ఒక్క క్షణం ఆగి చూడాలని, చిన్న రోడ్డు నుండి పెద్ద రోడ్డు ఎక్కేటప్పుడు అటూ ఇటూ రెండు వైపులా చూసి ప్రధాన రోడ్డు ఎక్కాలని వాహనాలకు, వాహనాలకు మధ్య 50 అడుగులు దూరం పాటించాలని, ఎదర వాహనాన్ని వెనుక నుండి ఓవర్‌టేక్ చేసేటప్పుడు కుడి వైపు నుండి చేయాలని, పగలు మూల మలుపు వద్ద స్లో చేసి హార్న్ కొట్టాలని, రాత్రిలు అప్పర్ లైట్లు టిప్పర్ కొట్టాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగన చేయడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని, పైన సూచించిన అంశాలన్నీ వాహనదారులు పాటిస్తే ప్రమాదాల నుండి బయట పడవచ్చని వెంకట పుల్లయ్య సూచించారు. ప్రతి వాహన దారుడు నా కుటుంబం, తల్లిదండ్రులు అనే బాధ్యతను గుర్తుంచుకొని అన్ని వైపులా గమనిస్తూ మనసును ప్రశాంతంగా ఉంచి వాహనాలు నడిపితే ప్రమాదాల నుండి బయట పడవచ్చని ఆయన అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు చిన్న పిలల్లకు వాహనాలు ఇచ్చి పంపడం వల్ల వారు అతి వేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతున్నారని, గతంలో కళ్ల ముందే ఇలాంటి సంఘటనలు ఎన్నో చూశామని, జరిగిన సంఘటనలు వాహనదారులకు ఆయన వివరించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించి వాహనం నడిపితే ప్రమాదం జరిగినా ఈ హెల్మెంట్ ద్వారా తలకు దెబ్బలు తగలకుండా సేఫ్‌గా బయట పడవచ్చని అన్నారు. ఈ అవగాహన సదస్సుకు పలు గ్రామాల నుండి వచ్చిన వాహనదారులు బ్రేక్ ఇన్సిపెక్టర్ పుల్లయ్య చెప్పినటువంటి సూచలన్నీ జీవితానికి ఎంతో ఉపయోగకరమైన అంశాలని తాము తప్పక పాటిస్తామని పేర్కొన్నారు.




## పలు కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



మధిర,అక్టోబర్28(ప్రభాతవార్త

మధిర మున్సిపాలిటి పరిధిలోని అంబారుపేట గ్రామానికి చెందిన పలు కుటుంబాలు శనివారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. గ్రామంలో ఇంటింటి ప్రచారంతో పాటు పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీకార్డులను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో బాగంగా గ్రామానికి చెందిన అక్కినపల్లినాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలు కుటుంబాలు మండల,పట్టణ అధ్యక్షులు సూరంశెట్టికిశోర్,మిర్యాలరమణ,సిఎల్‌పినేత భట్టివిక్రమార్క తనయుడ సూర్యవిక్రమాధిత్య సమక్ష్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నాయకులు మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన,మైనార్టీ ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్‌పార్టీ కట్టుబడి ఉన్నదని,దీనిలో బాగంగానే ఆరు గ్యారంటీలను ఇచ్చిందన్నారు. ప్రభుత్వం గెలిచిన నెలరోజుల్లో అమలుచేసి చూపుతామన్నారు.పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు,గ్రామకమిటి నాయకులు పాల్గొన్నారు.

## 'ఘనంగా' పొంగులేటి జన్మదినవేడుకలు



మధిర,అక్టోబర్28(ప్రభాతవార్త

మధిర నియోజకవర్గంలో శనివారం మాజీ ఎంపి,కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల కమిటి కో-కన్వీనర్ పొంగులేటిశ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మధిర పట్టణంలోని పార్టీ కార్యాలయం మండల అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ ఆధ్వర్యంలో కేశవ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లానాయకుడు డా.కోటరాంబాబు, సూర్యవిక్రమాదిత్య,ఇతర నాయకులు పాల్గొని. కేక్‌ను కట్‌చేసి,స్వీట్‌ను పంపిణీ చేసారు.అనంతరం పట్టణంలోని కెవిఆర్ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదానశిబిరంలో మధిర,ఎర్రుపాలెం,బోనకల్ మండలాలనుండి వచ్చిన పార్టీ శ్రేణులు,అభిమానులు రక్తదానం చేసారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీచేసిన అనంతరం స్థానికంగా ఉన్న అనాధాశ్రమంలో వృద్దులకు అన్నవితరణను చేసారు. ఈవేడుకలు నియోజకవర్గం పరిధిలోని ఎర్రుపాలెం,బోనకల్,చింతకాని,ముదిగొండ మండలాల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో పార్టీ ముఖ్యనాయకులు,ప్రజాప్రతినిధులు,అభిమానులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలి

చౌటుప్పల్, అక్టోబర్ 28 (ప్రభాతవార్త

స్నేహ పూర్వక వాతావరణంలో ఎన్నిలను నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలని భువనగిరి అదనపు డిసిపి రవికుమార్ అన్నారు. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో తంగడపల్లి చౌరస్తా, చిన్నకొండూరు చౌరస్తా, ఆర్టీసి బస్టాండ్ మీదుగా సివిల్, సిపిఎఫ్ ఫోర్స్ పోలీసులతో నిర్వహించిన ప్లాగ్ మార్చ్‌ను చౌటుప్పల్ ఎసిపి మొగిలయ్యతో కలిసి ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షితమైన స్నేహపూర్వక వాతావరణంలో కలిసి మెలసి ఎన్నికలను సజావుగా నిర్వహించుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు.




# మాయమాటలు చెప్పే కాంగ్రెస్‌పార్టీని నమ్మొద్దు

**-బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

**బచ్చన్నపేట, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :** మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని నమ్మి రానున్న ఎన్నికల్లో మోసపోవద్దని అధికార దాహంకోసం కాంగ్రెస్ నాయకులు పాకులాడుతున్నారని వారి మాయమాటలు ఎవరూ నమ్మవద్దని జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కొడ్వటూరు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, మాజీ ఆప్కోచైర్మన్ మండల శ్రీరాములు, రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజుతో కలిసి మండలంలోని తమ్మడపల్లి, చిన్నరామన్‌చర్ల, పోచన్నపేట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో డప్పువాయిద్యాలతో ఆడపడుచులు బతుకమ్మలతో ఆటపాటలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సంక్షేమ పథకాలు ఇచ్చేది కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు.



సీఎంకేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రకారం ఎన్నికలలో గెలిచిన వెంటనే రైతుబీమా మాదిరిగా కేసీఆర్ బీమా పేరిట రాష్ట్రంలో ఐదులక్షల రూపాయల బీమా సౌకర్యాన్ని అందించనున్నట్లు మహిళలకు 400లకే గ్యాస్ సిలిండర్, పెన్షన్‌సౌకర్యం, 2వేల నుంచి 4వేలవరకు, వికలాంగులకు నాలుగు వేల నుంచి ఆరు వేల వరకు పెన్షన్ అదేవిధంగా పేదల సంక్షేమమే లక్ష్యంగా 9సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇతర పార్టీ నాయకులు కేవలం ఎన్నికల సమయంలోనే కనిపిస్తారని తాము మాత్రం నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సాదకబాధక విషయాలలో అండగా ఉంటున్నామన్నారు. కార్యక్రమంలో బచ్చన్నపేట వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, సర్పంచ్‌లు వడ్డేపల్లి మల్లారెడ్డి, మేకల కవిత, ఖలీల్ బేగం, గట్టు మంజుల, నరెడ్ల బాల్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ షబ్బీర్, కొండి వెంకటరెడ్డి, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, వేముల బాలరాజు, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, ఎండి.ఫిరోజ్, కంసాని మహేందర్‌రెడ్డి, గుర్రపు బాలరాజు, అజీమ్, జూకంటి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**మంచుపల్లి, అక్టోబర్ 28 - (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెంలోని విద్యానగర్‌కాలనీలో ఉన్న పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆకునూరి కనకరాజు, ఆళ్ల మురళి, ముస్లీం మైనార్టీ నాయకులు, శీనన్న అభిమానులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ కోల్‌ప్లాంట్‌లో అన్నదానం

**పాల్వంచ, అక్టోబర్ 28 - (ప్రభాతవార్త):**



పాల్వంచలోని కేటీపీఎస్ కోల్‌ప్లాంట్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మహాన్నదాన కార్యక్రమం, సహపంక్తి భోజనాలు నిర్వహించారు. సుమారు మూడు వేల మంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. సీఈ, ఏడవ దశ, కోల్ ప్లాంట్ పాలకుర్తి వెంకటేశ్వరరావు తెలియజేశారు. అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. 5,6 దశల సీఈ మేక ప్రభాకర్ రావు, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సీఈ శ్రీనివాసబాబు, ఎస్ఈలు గడ్డం శ్రీనివాసరావు, గుర్రం రాజ్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు, నాగరాజు, జీవీ ధర్మారాజు, కృష్ణ, మోక్షవీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 28 - (ప్రభాతవార్త):** గంగాధర్ అడ్వకేట్ పిట్టల రామారావు ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట అప్పారావు, జక్కుల శ్రీశైలం, మంగళగిరి పూర్ణ, పెంకి శ్రీను, దేవీలాల్ నాయక్, ఇజ్జగాని రవిగౌడ్, ఆవుల మధు, ఆరుద్ర సత్యనారాయణ, జోషి, కొదురుపాక శ్రీరాములు, తాళ్లూరి సత్యనారాయణ, నడికోట నవీన్‌లు పాల్గొన్నారు.



## పత్తిసాగుపై రైతులకు అవగాహన సదస్సు

**రఘునాథపల్లి, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి, కేంద్రీయ పత్తిపరిశోధన కేంద్రం నాగపూర్ ఆధ్వర్యంలో పత్తిసాగు పద్ధతిపై కోమల్ల గ్రామంలో రైతు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగు గురించి ఆధునిక వ్యవసాయ పద్ధతిలో పత్తిసాగు చేపట్టాలని పంట మార్పిడి పంటల సాగు చేపట్టాలని రైతులను కోరారు. కార్యక్రమంలోపత్తిపంట ప్రధాన శాస్త్రవేత్త జి.వీరన్న మాట్లాడుతూ అధికసాంద్రత పత్తిసాగులో పాటించాల్సిన మెలకలను ఆధునిక పద్ధతులను యంత్రీకరణ గురించి రైతులకు వివరించారు. తెగుళ్ల శాస్త్ర విభాగం శాస్త్రవేత్త పత్తి పంటలో వచ్చే తెగుళ్ల వాటి నివారణ చర్యలను పత్తిపంటలోను ఆశించు పురుగులు వాటి నివారణకై పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌కుమార్ వివరించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ బి.మధు, శేఖర్, మమత, వివిధ ప్రైవేటు కంపెనీ ప్రతినిధులు, మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడినద, మేనేజర్ చంద్రశేఖర్, ప్రాజెక్టు యంగ్ ప్రొఫెసర్ ఎం.వేణు, బి.సుమలత, జి.నిహారిక, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి

**బచ్చన్నపేట, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టువంటి ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే వరిధాన్యం విక్రయించాలని బచ్చన్నపేట ఏపీఎం నాగేశ్వర్‌రావు కోరారు. మండలంలోని కొడ్వటూరు గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్ప దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ సత్యనారాయణ, జీపీ సెక్రటరీ రూప, వీవోఏ వాణి, సభ్యులు ఎం.శోభ, సరోజన, పద్మ, మనీషా, మహేశ్వరి, హమాలీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**తరిగొప్పుల, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :**



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజల్లో భరోసా కలిగించాయని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని మరియాపురం గ్రామంలో ఇతర పార్టీల నుంచి కొంతమంది కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి శనివారం కొమ్మూరి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో ఎర్రం ఎన్నారెడ్డి, అలవిన్‌రెడ్డి, వటి జయపాల్‌రెడ్డి, చాట్ల ప్రతాప్, సుమన్, మారబోయిన ఆంజనేయులు, ఆరుట్ల చంద్రకళతోపాటు దాదాపు 45మంది పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల్లో పల్లెల్లో అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమ అభివృద్ధి పాలన సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, బృంగి శివకుమార్, ఎర్ర సిద్దులు, పలుచని రాజు, పండుగ కనకయ్య, గంగం నరసింహారెడ్డి, యాట క్రాంతి, మంద చంద్రయ్య, దామెర లూకా, గోరంతల వీరన్న, పోచయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం

**చిల్పూర్, అక్టోబరు 28 (ప్రభాతవార్త) :** చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్చరణలతో అంగరంగవైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను శనివారం అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలు ధర్మాసాగర్ వాస్తవ్యులైన తిరునగరి అరుణ్; నలిని, మోహన్, పద్మ అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్, వీరన్న పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీలు

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**



ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున డబ్బు, మద్యం తరలిపోకుండా ఉండేందుకు పోలీసులు అడ్డుకట్ట వేస్తున్నారు. ఇందులో భాగంగానే మండలంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద సీఐ పెద్దన్నకుమార్ ఆధ్వర్యంలో ఎస్సై, పోలీస్ సిబ్బంది వచ్చిపోయే వాహనాలను ఆపి తనిఖీలు చేస్తున్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు




**చంద్రుగొండ, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**

మంలంలోని శ్రీనన్న బలగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షతన మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను చంద్రుగొండ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. శ్రీనివాసరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ అంకిరెడ్డి కృష్ణారెడ్డి, శ్రీనన్న సన్నిహితుడు, కాంగ్రెస్ నాయకుడు సారేపల్లి శేఖర్, భోజ్యా నాయక్, దారం గోవిందరెడ్డి, గుగులోత్ బాబు, తుమ్మలపల్లి సురేష్, రుక్మిణి, బడుగు కృష్ణవేణి, చలపతిరావు, నరుకుల సత్యం, డాక్టర్ విజయలక్ష్మి, బాబులాల్, ప్రసాద్, రాందాస్‌లు పాల్గొన్నారు.

## కోల్‌బెల్టు ఎమ్మెల్యేలను గెలిపించే బాధ్యత టీబీజీకేఎస్‌దే

**కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**



సింగరేణి పరిధిలోని కోల్‌బెల్టు ఎమ్మెల్యేను గెలిపించే బాధ్యత టీబీజీకేఎస్‌దేనని 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ అన్నారు. రామగుండం1 ఏరియాలో జరిగిన సెంట్రల్ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులకు జిల్లా కేంద్రాల్లో 250 గజాల స్థలాలు ఇవ్వాలని, అది మేనిఫెస్టోలో చేర్చాలని అన్నారు. కోల్‌బెల్టు ఏరియాలోని ఎమ్మెల్యేలను అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా నాయకులు, కార్యకర్తలు ముందుండాలని కోరారు.

## ఊరంతా ఉదయన్నకు ఘన స్వాగతం

**- అడుగడుగునా హారతులు.. ఆశీర్వచనాలు**

**- గరిమెళ్లపాడులో ఉదయ్‌కుమార్ ఎన్నికల ప్రచారం**

**చుంచుపల్లి, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**

జై ఉదయన్న... జైజై ఉదయన్న ఊరంతా ఇదే మాట మా సంక్షేమం కోసం మీరే రావాలి... మీరే కావాలంటూ గిరి పుత్రుడు అడుగడుగునా హారతులు ఇచ్చి కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉదయ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. శనివారం జిల్లాలోని ప్రశాంతినగర్ పంచాయతీ గరిమెళ్లపాడు గిరిజన ప్రాంతం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. వందలాది మంది గిరిజనులు ఆయన వెంట నడిచారు. నా క్షేమం కోసం నడిచిన వాడ... మా బాగోగులు కోసం నిలిచిన వాడా మీ వెన్నంటే మేముంటాం మిమ్మల్ని తప్పక గెలిపించుకుంటామంటూ ఆకాంత గిరిజనులు ప్రతిన పూనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నక్క వినయాలు ప్రదర్శిస్తూ నెరవేర్చలేని హామీలను గుప్పిస్తూ మోసపూరిత వాగ్దానాలతో మీ ముందుకు వస్తున్న ఇతర పార్టీ నేతల మాటలు నమ్మకండి అంటూ అన్నారు. ఉదయ్‌కుమార్ సతీమణి కృష్ణవేని, గణేష్, దశరథ్ రజ్వా, సీమకుర్తి రామకృష్ణ, పెనుగొండ సదానందంలు పాల్గొన్నారు.






## వలస కలీలకు మలేరియా పరీక్షలు

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**



మండలంలోని మల్లారం గ్రామంలో ఉన్న గొత్తికోయ వలస వ్యవసాయ కూలీలకు ఢిల్లీ నుంచి వచ్చిన ఐసీఎంఆర్ టీం అందరికీ మలేరియా పరీక్షలు నిర్వహించారు. మలేరియా నిర్మూలనకు ఈ పరీక్షలు ఉపయోగించడం కోసం ఈ క్యాంపు నిర్వహించారు. ఉల్వనూరు పీహెచ్‌సీ వైద్యాధికారి తేజస్విని, సబ్ యూనిట్ ఆఫీసర్ చితురాం, మగ ఆరోగ్య కార్యకర్తలు సురేష్, శంకర్, రాంరెడ్డిలు పాల్గొన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఐసీఎంఆర్ టీం సభ్యుడు పాండే, భట్టు, మనీష్‌కుమార్, నరేందర్ చంద్ర వర్షిప్‌లు పాల్గొన్నారు.

## మెనూ పాటించని వార్డెన్లపై ఐటీడీఏ పీవో ప్రత్యేక దృష్టి సారించాలి

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**



గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలల్లో వసతి గృహంలో మెనూ పాటించని వార్డెన్లపై ఐటీడీఏ పీవో ప్రత్యేక దృష్టి సారించాలని మానవహక్కుల అధ్యక్షుడు ముత్తవరపు జానకీరాం, రాష్ట్రం గోండ్వాన సంక్షేమ పరిషత్ అద్యక్షుడు పాయం సత్యనారాయణలు అన్నారు. జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బోధించే హెడ్ మాస్టర్, వార్డెన్‌లు, ఉపాధ్యాయులు స్థానికంగా కల్పించిన ఇండ్లు, క్వార్టర్లు, భవనాలను ఉపయోగించుకోకుండా సమయానికి పాఠశాలలకు చేరుకోకుండా దూర ప్రాంతాల నుంచి ప్రయాణాలు చేస్తూ ఏజెన్సీ ఎలవెన్స్‌లను పొందుతున్న ఉపాధ్యాయులపై దృష్టి సారించని అధికారులు తక్షణమే అలాంటి ఉపాధ్యాయులు ఏజెన్సీ అలవెన్సు రద్దు చేసి సమయపాలనలో విద్యార్థులకు విద్యని సమయానికి అందించే విధంగా ఉన్నత అధికారులు చరనయలు తీసుకోవాలని అన్నారు.

## సెంట్రల్ కమిటీ సమావేశంలో పాల్గొన్న నాయకులు

**కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**



గోదావరిఖని ఆర్జీవన్‌లో జరిగిన సెంట్రల్ కమిటీ మీటింగ్‌లో టీబీజీకేఎస్ ఏరియా నుంచి ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ అనుబంధ సంఘమైన టీబీజీకేఎస్ ద్వారా ఉద్యోగులకు ఎన్నో సౌకర్యాలు కలినపంచిన ఏకైక యూనియన్ టీబీజీకేఎస్ ఏరియాలో ఉన్న కార్మికుల సమస్యలతో పాటు వీకే ఓసీ త్వరలో వచ్చే విధంగా సహకారం అందించాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, కెంగెర్ల మల్లయ్యలు పాల్గొన్నారు.

# చందాలు, దందాలు లేకుండా పాలన సాగిస్తాం

**- క్లీన్ కొత్తగూడెంకు అందరూ సహకరించండి**

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం నియోజకవర్గంలో వ్యాపార వర్గాల వారిని చందాలు, దందాల పేరుతో సాగిస్తున్నా అరాచకాలను ఇకపై కొనసాగనివ్వమని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ వ్యాపారస్తులకు హామీ ఇచ్చారు. మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన పెద్ద బజార్, చిన్న బజార్ ప్రాంతాల్లో వ్యాపారస్తులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో రాజకీయ పార్టీ నాయకుల



చందాలు, దందాలు ఎక్కువయ్యాయని, పలువురు వ్యాపారస్తులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. సభలు, సమావేశాల పేరుతో రాజకీయ పార్టీల నాయకులు ఇష్టారాజ్యంగ దోచుకుంటున్నారని, చందాలు ఇవ్వని వారిపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఎస్పీ పార్టీ గెలిస్తే ఇలాంటి వాటన్నింటికీ చరమగీతం పాడుతుందని స్పష్టం చేశారు. కోవిడ్ సమయంలో ఆ తర్వాత వ్యాపారాలు చేసుకునే వారు ఎంత ఇబ్బందులు పడుతున్నారో తనకు తెలుసునని అన్నారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపించి కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, సాయి, ఏడెల్లి మార్తమ్మ, వసుంధర, సందేల సందీప్, తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**- జిల్లా ఎస్పీ వినీత్**



**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):**
పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ వినీత్ పాల్గొనగని ప్రారంభించి మాట్లాడుతూ... పోలీస్‌శాఖ ద్వారా ప్రజలకు సేవ చేయడం గర్వకారణం అని అన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతీ ఒక్కరికీ తెలియజేయడంలో భాగంగానే పోలీస్ అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 నుంచి సైకిల్ ర్యాలీలు, రక్తదాన శిబిరాలు వ్యాసరచన పోటీలు, ఫోటోగ్రఫీ పోటీలు, ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని సుమారు 120 ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థులకు ప్రస్తుతం పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న ఆయుధాలు, బాంబ్ స్క్వాడ్ సామాగ్రి గురించి వివరించడంతో పాటు జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న పోలీస్ జాగిలాల పని తీరును కూడా వారికి ఆన్‌లైన్ ద్వారా వివరించడం జరి గింది. ఈ కార్య క్రమంలో డీఎస్పీ రెహ మాన్, త్రీటౌన్ సీఐ మురళీ, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, అడ్మిన్ ఆర్ఐ రవి, ఎంటీవో సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఆర్ఐ నాగేశ్వరరావు, ఐటీ కోర్ ఇంచార్జి సీఐ సతీస్, ట్రాఫిక్ ఎస్సై నరేష్, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజకీయ ప్రకటనలపై ఎంసీఎంసీ కమిటీ నిరంతర పర్యవేక్షణ పర్యవేక్షించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**
రాజకీయ ప్రకటనలపై ఎంసీఎంసీ కమిటీ నిరంతర పర్యవేక్షణ పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఎన్నికల ప్రక్రియలో జారీ చేయాల్సిన ప్రీ సర్టిఫికేషన్, పెయిడ్ న్యూస్, సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలపై ఎంసీఎంసీ, సోషల్ మీడియా కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా వివిధ మాధ్యమాల ద్వారా ప్రసారమయ్యే ప్రకటనలను నిరంతరం పర్యవేక్షిస్తూ లోకల్ ప్రచారం కోసం అవసరమయ్యే అనుమతులను జిల్లా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ జారీ చేయాలని అన్నారు. కమిటీ సభ్యులు నిరంతరం వివిధ దినపత్రికలు, టెలివిజన్, సామాజిక మాధ్యమాలు, సిటీ కేబుల్ తదితర ప్రచార మాధ్యమాల ద్వారా ప్రసారమయ్యే చెల్లింపు వార్తలు, రాజకీయ ప్రకటనలను తనిఖీ చేయడంతో పాటు ప్రసారాలు, ప్రకటనలు వచ్చినట్లైతే ఎప్పటికప్పుడు వాటికి సంబంధించిన నివేదికలను రూపొందించి ఎన్నికల అధికారులకు పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంసీఎంసీ కన్వీనర్ డీపీఆర్వో శ్రీనివాస్, ఆకాశవాణి ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసన్, కమిటీ సభ్యులు జునుమాల రమేష్, ఈడీఎం విజయసారథి, జిల్లా సమాచార విజ్ఞాన అధికారి సుశీల్‌కుమార్, ఎస్పీ పీఆర్వో శ్రీనివాస్, పోలీస్ ఐటీ పరిశీలకులు నరేష్‌లు పాల్గొన్నారు.



# కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

**- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**పాల్వంచ, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రంలో వచ్చేనెల 5వ తేదీన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ జరగనుందని, ఈ సభకు కేసీఆర్ పాల్గొనున్నందున భారీగా జన సమీకరణ చేయాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిశానిర్దేశం చేశారు. పాల్వంచలోని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగే ఈ సభకు నియోజకవర్గానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించుకోవాల్సిందిగా కోరారు. సుమారు రెండున్నర గంటల సేపు ఆయన మాట్లాడారు. సభకు హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు అందించాలని, ఇందుకు చురుగ్గా ఉండే యువకులను వలంటీర్లుగా పెట్టాల్సిందిగా ఎంపీ రవిచంద్ర సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, సర్దార్ పుటంపురుషోత్తంరావు, బత్తినీడి ఆదివిష్ణుమూర్తి, కాసుల వెంకట్, కిలారు నాగేశ్వరరావు, జేవీఎస్ చౌదరి బత్తుల వీరయ్య, కొత్వాల శ్రీనివాసరావు, మండే వీరహనుమంతరావు, రజాక్, బీమా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో 54వ రక్షణ పక్షోత్సవాల తనిఖీ



**కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో 54వ పక్షోత్సవాల సందర్భంగా శనివారం ఏరియా వర్క్‌షాప్‌ను రక్షణ తనిఖీ బృందం మెంబర్, జీఎం సీడ బ్ల్యూఎస్ దామోదర్‌రావు పరిశయవేక్షించారు. ఏరియా జీఎం శాలెంరాజు, ఏజీఎం దుర్గాప్రసాద్, వర్క్‌షాప్ హెచ్‌వోడీ శ్రీకాంత్, యాక్టింగ్ ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శర్మ, సేఫ్టీ కమిటీ మెంబర్లు కేశవరావు, నటరాజ్ ప్రసాద్, కృష్ణారావు, ఎం.రమేష్‌లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఎలక్ట్రికల్, మెకానికల్ పనులు చేసే సమయంలో ప్రతీ ఉద్యోగి పనిపైనే శ్రద్ధ పెట్టాలని, దీని వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటుందని అన్నారు.

## సింగరేణి సీఎంపీఎఫ్ అధికారుల ద్వైపాక్షిక సమావేశం, పెన్షన్ అదాలత్



**- పాల్గొన్న డైరెక్టర్ (పా) బలరాం**

**కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**
సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం సింగరేణి ఉద్యోగుల, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సీఎంపీఎఫ్ అధికారులతో సింగరేణి యాజమాన్యం ద్వైపాక్షిక సమావేశం, పెన్షన్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ (పా) బలరాం హాజరయ్యారు. ద్వైపాక్షిక సమావేశంలో సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి సీఎంపీఎఫ్, పెన్షన్, వితంతు పెన్షన్ క్లెయిమ్స్‌ల పరిష్కారం, రివైజ్డ్ నామినేషన్ ఫారంలను సమర్పించేటప్పుడు కుటుంబ సభ్యులు, డిపెండెంట్ల పాన్ కార్డు, ఆధార్ కార్డు కాపీలను కూడా జతచేయాలని అన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కూడా సీఎంపీఎఫ్‌ను వర్తింపజేయాలని, అదే విధంగా కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి 1.1.2017 నుంచి పెరిగిన పీఎఫ్, పెన్షన్ బకాయిల డిపాజిట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జీఎం పర్సనల్ బసవయ్య, సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ కనకమ్మ, జీఎంలు సుబ్బారావు, సూర్యనారాయణ, ఏజీఎంలు కే.శ్రీనివాసరావు, డీజీఎం వైవీఎల్ వరప్రసాద్ పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**
నెలరోజుల్లో జర గబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఓటును వినియోగించుకునే ందుకు ఈ నెల 31వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండే ప్రతీ ఒక్కరూ నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఓటుహక్కు నమోదుపై జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నామని చెప్పారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ వ్యక్తికీ ఓటు నమోదుకు అర్హులేనని, రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలంటే నెల 31వ తేదీలోపు నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. 31 తర్వాత నమోదుకు అవకాశం ఉండదని అన్నారు.

## 30న జరిగే ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**
ఈ నెల 30వ తేదీన సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. జిల్లా యంత్రాంగం ఎన్నికల విధుల నిర్వహణలో భాగస్వాములైనందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు అందజేసేందుకు కలెక్టరేట్‌కు రావొద్దని చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో టూటౌన్ ఎస్సైకి గాయాలు

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**



శుభకార్యానికి వెళ్తున్న క్రమంలో కొత్తగూడెం టూటౌన్ ఎస్సై జుబేదాకు గాయాలైన సంఘటన శనివారం రాత్రి జరిగింది. రుద్రంపూర్‌లో నివాసం ఉంటున్న టూటౌన్ ఎస్సై జుబేదా తన భర్తతో కలిసి బైక్‌పై శనివారం రాత్రి కొత్తగూడెంలో జరిగే ఓ ఫంక్షన్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఐటీసీ వద్ద జాతీయ రహదారిపై ప్రమా దశాత్తు బైక్ కింద పడటంతో బైక్‌పై ఉన్న ఎస్సై దంపతులు పడ్డారు. ఈ ఘటనలో ఎస్సై జుబేదా తలకు బలమైన గాయంతో పాటు చిన్నచిన్న గా యాలు అయ్యాయి. వెంటనే హుటాహుటిన ఆమెను కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు.

## యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని రమేష్‌పై వేటు

**బోనకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త**
యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని రమేష్‌పై పార్టీ క్రమశిక్షణ చర్యల నిమిత్తం నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా సస్పెండ్ చేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అంతర్గత సమస్యలను పార్టీకి, స్థానిక ఎమ్మెల్యేకు అపాదించడం సరికాదన్నారు. గతంలోనే ఇరువర్గాలను పిలిచి స్థానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్క మాట్లాడారని అన్నారు. అయినా ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ఎమ్మెల్యే తరుపున నాగేశ్వరరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోవిందాపురంలో శాంతి భద్రతల పరిరక్షణలో బోనకల్ ఎస్ఐ సాయికుమార్ విఫలమయ్యారన్నారు.

## పుర ప్రముఖులను కలిసిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నగరం 12వ డివిజన్ నందు పలువురు పుర ప్రముఖులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కలిసిన వారిలో కసవర్తి సీతయ్య, దేవరం వెంకటరెడ్డి, యాచారపు శ్రీకాంత్ రెడ్డి, కూచిపూడి దేవేంద్ర, నున్నా వెంకటేశ్వరరావు, గుంటుపల్లి నర్సయ్య, సామినేని సురేష్, జాలాది వెంకటేశ్వరరావు, ఉట్ల మురళీ, నల్లూరి రామారావు, కొనకంచి రాంచందర్ గార్ల నివాసాలకి వెళ్లి వారి కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలిపి బీఆర్ఎస్ పార్టీకి తమ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# మన ప్రత్యర్థి పాత వెస్పా మోడల్, నేను స్పోర్ట్ బైక్ లాంటి వాడిని

**-మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**




**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
రానున్న ఎన్నికల్లో మన ప్రత్యర్థి పాత వెస్పా మోడల్ లాంటి వాడని, నేను స్పోర్ట్స్ బైక్ లాంటి వాడిని అని, మీకు పాత మోడల్ వేస్పా కావాలా, కొత్త మోడల్ స్పోర్ట్స్ బైక్ కావాలా అని మంత్రి పువ్వాడ అన్నారు. ఖమ్మం నగరం మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు యువజన జిల్లా నాయకుడు గాదె అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన యువజన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. ప్రత్యరి బండి వంచి కిక్ కొట్టాలి, అయిన స్టార్ కాదు, నేను సెల్ఫ్ స్టార్ లాంటి వాడిని అని, నేను మీ చేతిలో బటన్ లాంటి వాడిని అని, నొక్కితే వెంటనే నీకు కావాల్సి న అభివృద్ధి చేసి చూపుత అని తెలిపారు. 2014లో ప్రత్యర్థి అభ్యర్థి నా మీద ఓడిపోయాడని, 2018లో కందాల ఉపేందర్ రెడ్డి మీద ఓడిపోయాడని, 2024లో నా మీద మళ్ళీ ఓడిపోతాడని అన్నారు. మన కోసం హ్యాట్రిక్ విజయం ఎదురు చూస్తుంటే ఆయన కోసం హ్యాట్రిక్ ఓటమి ఎదురు చూస్తోందని ఎద్దేవా చేశారు. ఖమ్మం నగరం భవిష్యత్‌లో బ్రమ్మాండమైన సిటీగా అవతరిస్తుందని, ఖమ్మం శివారు ప్రాంతాల్లో సైతం ఎకరం భూమి కోటికి పైగా ఉంది అంటే అతిశయొక్తి కాదు అన్నారు. నేను భూమి పుత్రుడిని ఇక్కడే పుట్టాను ఇక్కడే చదువుకున్నానని, ఇక్కడే నివాసం ఉంటానని, కానీ ప్రత్యర్థి అభ్యర్థులు ఇక్కడే ఉంటారా ఆలోచించండని అన్నారు. మా నాన్న వారసత్వ రాజకీయాలు కుదరవు అన్నాడు ఆయనా నేను పట్టు వీడకుండా ఎన్నికల్లో ఓటీ చేశా గెలిచా, ఇది నాకు మూడవ ఎన్నిక అని తెలిపారు. తుమ్మల నాగేశ్వరరావు రాజశేఖర్ రెడ్డిని అనరాని మాటలు అన్నాడని, ఆయన మాటకు ముందు ఒక బూతు, మాటకు తర్వాత ఒక బూతు మాట్లాడుతాడని, ఖమ్మం ప్రజలు గెలిపిస్తే ఈ వ్యక్తి మాత్రం సత్తుపల్లి, పాలేరు వైపు మొగ్గు చూపుతాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో కూడా తెలియదని, ముఖ్యమంత్రి పదవి కోసం కొట్లాడుతున్నారని అన్నారు. కారు గుర్తు మన గుర్తు, ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకుని వెళ్లి అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భీరెడ్డి నాగచంద్రా రెడ్డి, వైస్ ఎంపీపీ గుత్తా రవి, కార్పొరేటర్ నాగండ్ల కోటి, యర్రంశెట్టి రవి, గొర్రె శ్రీను, సత్యవర్ధన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు విజయ్ రెడ్డి, వలి, జాని, కాంపాటి రవి తదితరులు పాల్గొన్నారు.







## ఓటు హక్కు ప్రాముఖ్యితపై అవగాహన

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
శాసనసభ సాధారణ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) ఆదర్శ్ సురభి ఐఏఎస్ ఐడీఓసీ సమావేశ మందిరంలో ఐడీఓసీలోని ఎంప్లాయిస్ అందరితో మీటింగ్ ఏర్పాటు చేసి ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అంతేకాకుండా అందరూ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అయినందున ఓటు హక్కును వినియోగించటం మీ బాధ్యతగా తీసుకోవాలని, అంతే మీరు మీ ఇంటి వాళ్ళు, పక్కన వారికి అందరికీ ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసేలా ప్రతి ఎంప్లాయ్ ఉండాలని అన్నారు. ఎంప్లాయిస్, వారి కుటుంబ సభ్యులందరూ ఓటు హక్కు కలిగి ఉన్నారా లేదా అని తెలుసుకోవడానికి ఓటు హెల్ప్ లైన్ యాప్‌ని ఉపయోగించి, అందులో మీ ఎపిక్ నెంబర్ లేక మీ డిటెయిల్స్‌తో సెట్ చేసుకొని ఓటు ఉందా లేదా అనేది చూసుకోవాలని అన్నారు. ఎవరికైనా ఓటు లేకపోతే ఈ నెల 30లోపు కొత్త ఓటును అప్లై చేసుకోవాలని అన్నారు. ఇంకెవరైనా ఎంప్లాయిస్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఖమ్మంలో ఉంటున్న ఎంప్లాయిస్ ఓటు హక్కు ఇక్కడ లేకపోతే అక్కడ నుంచి ఇక్కడికి షిఫ్టింగ్ పెట్టుకునే ఆప్షన్ ఉన్నదున షిఫ్ట్ చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ఉపయోగించుకోండి, నవంబర్ 30వ తేదీన జరగబోయే పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోండి అని అన్నారు. ఎటువంటి ప్రలోభాలకి భయభ్రాంతులకు లోను కాకుండా మీ యొక్క ఓటు హక్కును ఉపయోగించుకోండి అన్నారు. ఎటువంటి ఫిర్యాదులకైనా సివిల్ యాప్‌ని సంప్రదించండని తెలిపారు.



## తప్పు చేసిన వారికి శిక్ష పడాలి

**-కోర్టు కానిస్టేబుళ్ల సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**
తప్పు చేసిన వారు చట్టం నుంచి తప్పించుకోకుండా పక్కా సాక్ష్యాలను సేకరించి, వాటిని కోర్టుకు అందించాలని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. సంబంధిత ప్రభుత్వ కోర్టు అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఏఎస్పీ కార్యాలయంలో భద్రాచలం డివిజన్ పరిధిలో గల భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం పోలీస్‌స్టేషన్లకు సంబంధించిర కోర్టు కానిస్టేబుళ్లతో ఏఎస్పీ పంకజ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కోర్టు కేసుల్లో నేరస్తులకు తప్పని సరిగా శిక్షలు పడే విధంగా చేయడంలో కోర్టు కానిస్టేబుళ్ల పాత్ర ఎంతో ఉంటుందని, ఇటీవల కాలంలో కానిస్టేబుళ్లు కోర్టులో సరైన సాక్ష్యాలు అందజేయడంతో ఫోక్సో కేసులు నమోదు అయిన ఇద్దరు నింధితులకు శిక్ష పడటం, అదే విధంగా అక్రమంగా గంజాయి రవానా చేస్తున్న 10మంది నేరస్తులకు శిక్షలు పడటమే ఇందకు నిదర్శనం అని ఆయన అన్నారు. రానున్న కాలంలో కూడా కోర్టు కానిస్టేబుళ్లు విధులను నిబద్ధతతో నిర్వహించి, మంచి పేరు తెచ్చుకోవాలని భద్రాచలం ఏ ఎస్పీ పంకజ్ కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, ఏఎస్ఐ గంజి, శశిధర్, దుమ్ముగూడెం హెడ్‌కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ నవీన్, కానిస్టేబుల్ సురేష్‌బాబు, సైదులు పాల్గొన్నారు.

## అమాయక గిరిజనులపై నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీ దాడులు హేయమైన చర్య



**-ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్**
**-మావోయిస్టుల దుశ్చర్య వలన ఆవును కోల్పోయిన గిరిజనుడిని పరామర్శించిన ఎస్పీ**

**చర్ల ప్రభాతవార్త:**
తెలంగాణ, ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజలను నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు మీటింగుల పేరుతో బెదిరిస్తూ, వారి వద్ద నుండి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. మావోయిస్టు పార్టీ నిర్వహించే మీటింగులకు హాజరు కాకపోతే ఆదీవాసీలపై దాడులకు పాల్పడుతూ, వారిని హింసించే చర్యలకు పాల్పడటం అమానుషమని అన్నారు. నిషేధిత మావోయిస్టు పార్టీ పోలీస్ బలగాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటమే కాకుండా అడవినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసీలపై కూడా దాడులు చేస్తున్నారని తెలిపారు. రాంపురం-పూసుగుప్ప అటవీ ప్రాంతంలో నిత్యం గిరిజనులు సంచరించే ప్రదేశాలలో ప్రెజర్ మైన్స్‌ను అమర్చడం ద్వారా ఒక గిరిజనుడికి చెందిన గర్భస్థ ఆవు ప్రాణాలను కోల్పోవడం జరిగింది. మావోయిస్టుల వలన నష్టపోయిన గిరిజనుడిని శుక్రవారం జిల్లా ఎస్పీ స్వయంగా పరామర్శించారు. ఆదివాసీ ప్రజలకు అండగా ఉంటామని చెబుతూ వారిపైనే దాడులు చేస్తున్న మావోయిస్టు పార్టీ చర్యల పట్ల ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జల్, జంగిల్, జమీన్ కోసం ఆదివాసీ ప్రజల తరపున పోరాడుతున్నామని మాయమాటలు చెబుతూ తమ స్వప్రయోజనాల కోసం ఆదీవాసిలపైనే దాడులు చేస్తున్న మావోయిస్టులను తమ గ్రామాల్లోకి రానివ్వకుండా బహిష్కరించాలని ఆదివాసీ ప్రజలకు ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## మంత్రి అంబటిపై దాడికి మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఖండన

**ఖమ్మం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**
శుభకార్యాల్లో పాల్నొడానికి జిల్లాకు వచ్చిన అతిథులను అగౌరపరచడం, దాడులకు ప్రయత్నించడం సంప్రదాయం కాదని మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని ప్రముఖ విద్యాసంస్థల అధినేత ఆర్జేసీ కృష్ణ ఇంట్లో శుభకార్యంలో పాల్గొనడానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ మంత్రి, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు అంబటి రాంబాబుపై కొందరు వ్యక్తులు దాడికి ప్రయత్నించడం సరైంది కాదని మున్నూరు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ, శెట్టి రంగారావు శనివారం ఓ ప్రకటనలో ఖండించారు.

## బీఆర్ఎస్ మెనిఫోస్టోపై మంత్రి పువ్వాడ సతీమణి విస్తృత ప్రచారం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తు గెలుపే లక్ష్యంగా ఖమ్మం నగరంలోని శనివారం 56 డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంత్రి సతీమణి పువ్వాడ వసంత లక్ష్మి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సుడా డైరెక్టర్, నగర మహిళా కమిటీ ఇన్చార్జి కోల్లు పద్మ, నగర బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకీన పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం కారణంగా భద్రాద్రి దేవస్థాన తలుపులు మూసివేత

**-నేడు యథావిధిగా స్వామి వారి దర్శనాలు పునఃప్రారంభం**



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
శనివారం పాక్షిక చంద్రగ్రహణం కారణంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మధ్యాహ్నం 3.30 గంటల వరకు భక్తుల దర్శనాలను కొనసాగించి అనంతరం దేవస్థాన తలుపులు మూసి వేశారు. అర్చకస్వాములు సాయంత్రం 5 గంటల లోపుగా సాయంకాల ఆరాధన, దర్బారు సేవ, చుట్టుసేవ, నివేదన జరిపి అన్ని ముగించారు. తిరిగి ఆదివారం ఉదయం 3 గటలకు ఆలయం తెరిచి సుప్రభాతం, శుద్ధి సంప్రోక్షణం, తిరువారాధన, నివేదన జరుగునని, తిరు మండపములు, అభిషేకములు, నివేదన ఏకాంతంగా జరుగునని అర్చకస్వాములు తెలియజేశారు. ఉదయం 7 గంటల నుండి భక్తులకు దర్శనం, పూజలకు ప్రవేశం పునఃరుద్ధరించనున్నట్లు పేర్కొన్నారు.




# ప్రత్యేక ప్రణాళికతో ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించాలి

**-మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :*
ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. తొలుత పీకే ఓసీ-2ను సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా కోల్ బెంచ్‌ను పరిశీలించారు. అనంతరం కేసీహెచ్‌పీ, పీకే ఓసీ-4ను సందర్శించి బొగ్గు రవాణ, యంత్రాల పని తీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో ఎలాంటి అవరోధాలు ఎదురవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



ఏరియా లక్ష్యం 119.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సమిష్టి కృషితో సాధించాలన్నారు. మ్యాన్ పవర్, యాంత్రిక శక్తి పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రోజు ఉత్పత్తి అయిన బొగ్గును డిస్పాచ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండాలని అన్నారు. రక్షణ పక్షోత్సవాల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధించేందుకు పునరంకితం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఏరియా అధికారులు నర్సి రెడ్డి, లక్ష్మీపతిగౌడ్, వీరభద్రుడు, మధన్‌నాయక్, సురేష్, శ్రీనివాస్, అబ్దుల్ షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా సోలార్ ప్లాంట్‌ను సందర్శించిన రక్షణ తనిఖీ అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా 30 మెగా వాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను శనివారం రక్షణ తనిఖీ బృందం జీఎం(ఈఅండ్ఎం), డబ్ల్యూఎస్అండ్ఈఎం కన్వేయర్ ఫిజిరాల్డ్ ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిబద్ధతో పని చేస్తూ విధి నిర్వహణలో ప్రమాదాలకు అవకాశం లేకుండా అనుక్షణం రక్షణ సూత్రాలు పాటించాలన్నారు. రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా ప్లాంట్‌ను సందర్శించినట్లు వారు తెలిపారు. రక్షణ తనిఖీ బృందం, ఏరియా అధికారులు నర్సి రెడ్డి, చంద్రలింగం, మధుసూదన్, శోభన్, రాజిరెడ్డి, విజయ్‌పాల్, రవి, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :*



మణుగూరులో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తన క్యాంపు కార్యాలయంలో శనివారం మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పటాకులు కాల్చి అనంతరం మాజీ ఎమ్మెల్యే పాయం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ సమావేశానికి మణుగూరు బ్రాంచి నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :*



గోదావరిఖని ఏరియా నందు జరిగిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశానికి మణుగూరు ఏరియా బ్రాంచి నాయకులు డి. వీరభద్రయ్య, బానోతు కృష్ణ, నాగెల్లి వెంకటేశ్వర్లు హాజరు అయ్యారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకట్రావ్, వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డిలు కోల్ బెల్ట్ ఏరియాలో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం దిశానిర్దేశం చేసినట్లు వారు శనివారం తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలి

**-మణుగూరు ఏఐటీయూసీ బ్రాంచి మాజీ ఉపాధ్యక్షులు బి.వీరస్వామి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :*



సింగరేణి సంస్థ యాజమాన్యం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా ప్రకటించి అందజేయాలని ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచి మాజీ ఉపాధ్యక్షులు బి.వీరస్వామి అన్నారు. ఆయన శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి కార్మికులతోపాటు కాంట్రాక్టు కార్మికులకు కూడా సంస్థ అభివృద్ధికి పాటుప డుతున్నారని అన్నారు. సింగరేణిలో లాభాలు రావడానికి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు ఎంతగానో కష్టపడుతున్నారని అన్నారు. మంచి మనస్సుతో సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా ఇచ్చేందుకు గొప్ప నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## కుమ్రం భీం వర్ధంతి వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :*



ఈ నెల 28 నుండి వచ్చే నెల 5 వరకు ఆదివాసీల ఆశాజ్యోతి కుమ్రం భీం 83వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ హక్కుల పోరాట సమితి(ఏహెచ్‌పీఎస్) తుడుందెబ్బ నాయకులు వర్సా శ్రీనివాసరావు తెలిపారు. శనివారం పీవీ కాలనీ క్రాస్‌రోడ్డు వద్ద కుమ్రం విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పడిగ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**బీఎస్పీ ఆధ్వర్యంలో..**

మణుగూరు మండలం విప్పల సింగారం, సంతోష్‌నగర్, హనుమాన్ టెంపుల్ వద్ద బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఆదివాసీల ఆశాజ్యోతి కుమ్రం భీం 83వ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గం అధ్యక్షులు వజ్జా శ్యాం కుమ్రం భీం విగ్ర హానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జి నల్లగట్ల రఘు, నియోజకవర్గం ఇంచార్జి బూర్గుల కరుణాకర్, పెరుమాళ్ల మోహన్, మణికుమార్, ఈసంపల్లి శివ, నవీన్, విజయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఊసేలేని మ్యానిఫెస్టో

**-అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ**

**-పినపాక నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :*
తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని ఉద్యమ పార్టీగా చెప్పుకునే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులను విస్మరించిందని మ్యానిఫెస్టోలో ఉద్యమకారుల ఊసే లేదని పినపాక నియోజకర్గం తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక నాయకులు జీవీ, వలసాల వెంకట్రామారావులు అన్నారు. శనివారం స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమం నాటి సంఘటనలు



గుర్తు చేసుకున్నారు. ఇతర పార్టీలు ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు పెన్షన్ ఇస్తామని, 5 సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని వారి మ్యానిఫెస్టోలో పెట్టారని అన్నారు. ఉద్యమాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ మాత్రం మ్యానిఫెస్టోలో మాత్రం ఉద్యమకారుల ఊసే లేదని, ఎలాంటి స్థానం లేకుండా చేసిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఉద్యమంలో పాల్గొని అనేక రకాలుగా ఇబ్బందులు పడి కేసులై జైలుకు వెళ్లామన్నారు. అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ మాత్రం అన్ని విషయాలు మరిచిపోయిందన్నారు. మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాల ఉద్యమకారులు సమావేశానికి హాజరయ్యారని త్వరలోనే తమ డిమాండ్లను అన్ని పార్టీలకు అందజేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలంతోపాటు ఇంటి నిర్మాణం చేపట్టాలని, పెన్షన్ ఇవ్వాలని, గుర్తింపు కార్డు అందజేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం అందజేయాలని, అమరులైన కుటుంబాలకు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని, ఆర్థిక సహాయం చేయాలనే తదితర డిమాండ్లను అన్ని పార్టీలకు అందజేస్తామని అన్నారు. త్వరలోనే పినపాక నియోజకవర్గం స్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల్లో ఉద్యమకారుల తరుపున అభ్యర్థిని నిలబెట్టుకొనుటకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. అకినెపల్లి సైదులు, పణితి సామ్రాజ్యం, నాగుల్‌మీరా, నల్లమోతు శ్రీను, దూలగొండ హిజ్రాయిల్, గాండ్ల సురేష్, ఆర్.ప్రభావతి, జగన్న, అకినెపల్లి శ్రీను, పణితి వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, శ్రీను, ప్రభ, సుదర్శన్, దుర్గారావు, ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ సభకు డబ్బులిస్తామని చెప్పి మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులు



మహబూబాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఈ నెల 27న సిఎం కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మున్సిపాలిటి కేంద్రంలో ధర్మన్న కాలనీ, నందమూరి నగర్ కాలనీకి చెందిన మహిళలను బిఆర్ఎస్ నాయకులు మనిషికి రూ.350 ఇస్తామని చెప్పి తమను రప్పించుకొని ఒక్క పైసా కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సత్యవతిరాథోడ్ ప్రెస్‌మీట్ ఉందని తెలుసుకొని అక్కడకు చేరుకొని కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండుటెండలో 47మందితో దాదాపు 2కిలోమీటర్ల మేర కాలినడకన సభకు చేరుకున్నామని అక్కడ ఎలాంటి సదుపాయాలు లేకున్నా ఎండలో నిలబడి సభ పూర్తి అయ్యేంత వరకు కనీసం మంచినీరు కూడా దొరుకలేదని వారు వాపోయారు. అయితే రేక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు మావి అని రోజు కూలి కింద డబ్బులిస్తామని చెప్పి తీసుకెళ్లారని, సభ ముగిసిన తర్వాత కాలనీకి చెరుకున్నాక సంబందిత నాయకున్ని డబ్బులు అడుగగా మీరు సభకు వచ్చారని నమ్మకమెంటని వారిపై దురుసుగా ప్రవర్తించాడని ఆరోపించారు. మా పిల్లల మీద ప్రమాణాలు చేయమని అదేవిధంగా మీరు వండుకొని తినే బియ్యం మీద ప్రమాణాలు చేస్తేనే మీము డబ్బులిస్తామని ఖరాకండిగా చెప్పాడని తెలిపారు. రెండురోజుల కూలి పోయిందని వారు బాధతో చెప్పారు. పరస్థితి చేయిదాటిపోతుందనే సమాచారంతో స్థానిక నాయకులు వారిని మంత్రిని, ఎమ్మెల్యేను కలువనీయకుండా అడ్డుకోవడంతో చేసేదిమి లేక దిక్కుతోచని స్థితిలో వారు వెనుదిరిగారు.

## పాలస్తినాపై ఇజ్రాయిల్ దాడి హేయమైన చర్య




మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్28, ప్రభాతవార్త

పాలస్తిన దేశంపై ఇజ్రాయిల్ దాడి చేయడం హేయమైన చర్య అని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని సిఐటియు జిల్లాకార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సంఘీభావ సభలో ఆయన మాట్లాడుతూ.. పాలస్తీనియన్లు వారి సొంతగడ్డపైనే పరాయి వారైపోయారని అన్నారు. హమస్ దాడిని సాకుగా చేసుకొని గాజాలోని సామాన్య పాలస్తీనియన్లను చంపుతున్నారని అన్నారు. అమెరికా అండతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఈ నెల 7నుండి చేస్తున్న దాడులను తక్షణమే నిలిపివేయాలంటూ ఐక్యరాజ్యసమితి అనేక తీర్మాణాలు చేసినప్పటికీ అమెరికా తన విటో అధికారాన్ని ఉపయోగిస్తూ కుట్రలకు తెగబడిందని విమర్శించారు. ప్రపంచ దేశాలన్ని ముక్తకంఠంతో ఈ యుద్ధాన్ని ఖండిస్తున్నాయని యుద్ధాన్ని వెంటనే విరమించి పాలస్తినా ఉనికిని గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిటియు జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, వెళిశాల సుధాకర్, వాసం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

పెద్దవూర, అక్టోబర్ 28 ప్రభాతవార్త:

మండలంలోని సంగారం గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కర్నాటి లింగారెడ్డి, శంకర్‌నాయక్, టి.చం ద్రశేఖర్‌రెడ్డి, జి.వినయ్‌రెడ్డి, అలుగుబెల్లి ఉపేందర్‌రెడ్డ, వి.వెంకట్‌రెడ్డి, ఎ.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార ్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినవేడుకలు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఇల్లెందు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో పొంగులేటి జన్మదిన కేక్‌ను కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిననాటి నుంచి జిల్లాలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వచ్చిందన్నారు. జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపును కాంక్షిస్తూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారన్నారు. పాలేరు టికెట్‌ను శ్రీనివాస్‌రెడ్డికి కేటాయించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కేవలం పాలేరులోనే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ విజయబాహుటా ఎగరవేస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియోల్, ప్రధాన కార్యదర్శి ఎండి.జాఫర్, అవుదూర్తి శంకర్, లింగంపల్లి శ్రీనివాస్, గందె సదానందం, వెంకట్‌నారాయణ, కంచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగిఉండాలి




మరిపెడ, అక్టోబర్28, ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు సివిల్ కోర్ట జడ్జి ఎం.సరిత తెలిపారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని సాంఘిక సంక్షేమ వసతిగృహంలోని విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజజీవితంలో ప్రతి ఒక్కరికి ఏదో రకంగా మనకు గాని, మన బంధువులకు గాని కోర్టులు, పోలీస్ స్టేషన్‌లతో పని ఉంటుందన్నారు. అప్పుడు మనకు చట్టాలపై అవగాహన ఉన్నప్పుడు మానకు నష్టం కాకుండా మన సమస్యలను మనమే పరిష్కరించుకోవచ్చున్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు మనకు అందుబాటులో ఉన్న లాయర్ల సలహాలు తీసుకొని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్‌కుమార్, సాంఘిక సంక్షేమ హాస్టల్ అద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణంతో వీరభద్రస్వామి ఆలయ ద్వారబంధనం



కురవి, అక్టోబర్28, ప్రభాతవార్త

చంద్రగ్రహణం శనివారం రాత్రి 1గంటల నుండి 2.33గంటల వరకు ఉన్నందున మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయానికి ద్వార బందనం చేసినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు. తిరిగి ఆదివారం ఉదయం 4గంటలకు ఆలయాన్ని సంప్రోక్షణ చేసి ఉదయం 5.30గంటల నుండి భక్తులకు స్వామివారి, అమ్మవారి దర్శనబాగ్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ ద్వారబందనం కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, ఆర్.శ్రీనివాస్, డి.విజయ్, టి.పుణ్యమూర్తి, శివుడు, ఎస్.తేజశర్మ, ఆలయ సిబ్బంది విజయ్, అభిలాష్, రవి, జగన్, సమ్మయ్య, నవీన్, తిలక్, వీరన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా ఆశీర్వాద సభాస్థలిని పరిశీలించిన ఎంపీ



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

నవంబర్ 1వ తేదీన ఇల్లెందులో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న నేపథ్యంలో సభాస్థలిని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం పరిశీలించారు. ఇల్లెందు కొత్తగూడెం ప్రధాన రహదారిలోగల బొజ్జాయిగూడెం వద్ద నిర్వహించననున్న సభకు సంబందించిన ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహణ కమిటీకి పలు సూచనలు, సలహాలను అందజేశారు. సభకు సంబందించిన ఏర్పాట్లలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. అదే విధంగా వైస్ ఛైర్మన్ జానీపాష నివాసంలో గ్యార్మీ వేడుకలకు సైతం మంత్రి హాజరయ్యారు. సభా స్థలిని పరిశీలించిన వారిలో వైస్ ఛైర్మన్ జానీపాష, సిలివేరు సత్యనారాయణ, బబ్లూ, ప్రవీణ్, కిరణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రజాభిమానాన్ని పొందాను: మడత




ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంతో పాటు పరిసర ప్రాంత గ్రామాల్లో పార్టీలకు అతీతంగా అభిమానులను సంపాదించుకున్నాని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ అన్నారు. శనివారం స్థానిక జగదాంబ సెంటర్‌లోని ఏక్తా హౌజ్‌లో కార్యకర్తలు, అభిమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పట్టణంలోని 24వార్డులలో 20వేలకు పైగా అభిమానులు ఉన్నారని పరిసర ప్రాంత గ్రామాల్లో 30వేలకు పైగా అభిమానులను సాధించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాజకీయాల్లో ఉన్నా లేకున్నా ప్రజల కష్టసుఖాల్లో ఉన్నానాన్నారు. తొర్రూర్‌లో జరిగిన సభ సందర్భంగా మంత్రి కేటీఆర్ తనను పార్టీలో కొనసాగాలని ఆహ్వానించారని కానీ అభిమానుల అభీష్టం మేరకు మాత్రమే ముందుకు కొనసాగుతానన్నారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్‌లోకి వెళ్లాలని మరికొందరు భారసలోకి వెళ్ధామని పేర్కొన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెనను పార్టీలో కొనసాగాలని తెలిపినట్లు గుర్తు చేశారు. నవంబర్ 1న ఇల్లెందులో జరగనున్న సీఎం సభలో సీఎం స్వయంగా స్టేజీపైకి పిలిచి ఖచ్చితమైన హామీ ఇస్తే భారసలో చేరాలని అభిమానులు సూచించినట్లు తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గం వ్యాప్తంగా తనకున్న అభిమానులకు కృతజ్ఞతలను తెలియజేశారు.

## సమ్మక్క-సారక్క భక్తులకు శుభవార్త

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు సమ్మక-సారక్క భక్తులకు ఇల్లెందు ఆర్టీసీ డిపో శుభవార్తను తెలియజేసింది. ఇల్లెందు డిపో నుంచి ప్రతి ఆదివారం ఉదయం 5.30కు మేడారంకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే అదే రోజు సాయంత్రం మేడారం నుంచి సాయంత్రం 4గంటలకు తిరిగి ఇల్లెందుకు బయలుదేరుతుందని తెలియజేశారు. సమ్మక్క-సారక్క భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణ చార్జీలు పెద్దలకు రూ160, పిల్లలకు రూ.90 అని పేర్కొన్నారు.

# కన్నుల పండువగా నిమజ్జన మహోత్సవం

## వైభవోపేతంగా అమ్మవారి ఊరేగింపు

### ఆకట్టుకున్న కోలాట నృత్యాలు, వేషధారణలు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఏర్పాటు చేసిన అమ్మవారి ఊరేగింపు శనివారం వైభవోపేతంగా నిర్వహించారు. దసరా పర్వదినాన్ని



పురష్కరించుకొని వాసవి దేవాలయంలో 48వ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కాగా గత 14 రోజులుగా మండపంలో ప్రత్యేక పూజలందుకున్న అమ్మవారిని ప్రత్యేక వాహనంలో అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. వాసవి దేవాలయం మొదలుకొని పట్టణ పురవీధుల్లో డప్పు వాయిద్యాలతో, తీన్మార్ నృత్యాలతో, కోలాట ఆటపాటలతో, బాణసంచా కాల్చుతూ ఊరేగింపు జరిపారు. హనుమాన్ వేష ధారణ భక్తులను ఆకట్టుకుంది. హనుమాన్ వేష ధారణతో ఉన్న వ్యక్తి వద్ద



భక్తులు సెల్ఫీలు తీసుకున్నారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించి అనంతరం అంకమ్మ చెరువులో నిమజ్జనం నిర్వహించారు. కాగా వాసవి కన్యకా పరమేశ్వరి ఊరేగింపు

పురష్కరించుకొని చాంబర్ ఆఫ్ కామర్స్ పిలుపు మరకు పలు యూనియన్‌లు మద్యాహ్నం 1గంట నుండి దుకాణాలు మూసివేసి అమ్మవారి శోభాయాత్రలో పాల్గొన్నారు. చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆధ్యంతం అమ్మవారి ఊరేగింపు పేటలో కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు,



ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అశ్వారావుపేటలో పోలీస్ కవాతు

అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలో శనివారం పోలీస్ కవాతు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్వంచ డిఎస్పీ వెంకటేష్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ సిబ్బందితో పట్టణ వీధుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల దృశ్యా





ప్రజల్లో విశ్వాసం కల్పించడానికే కవావు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి ఒత్తిళ్ళకు గురికాకుండా తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు. అంతే కాకుండా నవంబర్ 30న జరిగే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలంతా కూడా సహకరంచాలని, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కరుణాకర్,ఎస్ఐశ్రీకాంత్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవిఎంలు స్ట్రాంగ్‌రూం వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్నన్

**దేవరకొండ :** పట్టణ దొంతినేని నర్సమ్మ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్, ఎస్పి అపూర్వరావుతో కలిసి పరిశీలించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, ఎస్పిలు నల్లగొండ జిల్లా దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబందించి ఏర్పాటు చేసిన డిఆర్‌సిలో ఈవిఎంలు భద్రపర్చిన స్ట్రాంగ్ రూం వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. డిఆర్‌సి సెంటర్‌లో ప్రచార సామా గ్రి పంపిణీకి ఏ విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు లే అవుట్ ద్వారా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్‌డిఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం పరిశీలించారు. నామినేషన్‌లు వేసేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో ఆర్‌డిఓ శ్రీ రాములు, తహాశీల్దార్, సంతోష్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## గుండ్లబావిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చౌటుప్పల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

జుప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ సింగిల్‌విండో సిఇఒ వై.రమేష్ అన్నారు. గుండ్లబావి, పంతంగి, అంకిరెడ్డిగూడెం, తాళ్లసింగారం గ్రా మాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం ఐకెపి కేంద్రాలను ఆయన శనివారం ప్రారంభిం చారు. నాణ్యతా ప్రమాణాలను పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన పక్షంలో కాంటాలు వేగవంతంగా అవుతాయన్నారు. ఈ విషయాన్ని రైతులు పరిగణలోకి తీసుకుని కల్లాల వద్దనే శుద్ది చేసుకుని కొనుగోలు కేంద్రాలకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు శాగ మల్లారెడ్డి, శాగ అంజిరెడ్డి, మల్లేశం, శంకరయ్య, రాంరెడ్డి, మల్లేశం, సిబ ్బంది శేఖర్, వేణు, మహిపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, రాంచంద్రారెడ్డి, శ్రీను తదితరులున్నారు.

## మండల ప్రజలకు ఉచిత టోల్ ప్లాజాలో వాహనాల ప్రవేశం కల్పించాలి

బీబీనగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త

బీబీనగర్ మండలానికి చెందిన ప్రజల వాహనాలకు గూడూరులోని టోల్‌ప్లాజాలో ఉచితంగా వాహనాల ప్రవేశాన్ని కల్పించాలని హోలియా దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహాంగీర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీబీనగర్ నుంచి గ్రాదమ ప్రజలు నిత్యం నిత్యవసర సరుకులు, కూరగాయలు, వైద్యం, పాఠశాలలు, కళాశాలలు, శుభ కార్యాలకు, వ్యక్తిగత అవసరాల కోసం భువనగిరికి వెల్తుంటారని, ఆ సమయంలో టోల్ రుసుము చెల్లించలేక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆధార్ కార్డును ప్రామాణికంగా చేసుకుని ఉచిత టోల్ ప్రవేశం కల్పించాలని ఆయన కోరారు.

# అశ్వారావుపేట వార్త

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండించాలి



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: గజాపై యుద్ధం పేరుతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ప్రజాసంఘాలు ఖండించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నాగదుర్గ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం అమానవీయ చర్చ అని యుద్దాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. అమెరికా అధునాతన ఆయుదాలు అందిస్తూ యుద్దానికి ఉసిగొల్పుతుందని ఇప్పటికే వేలమంది పౌరులు, చిన్నారులు మరణించారని కావున వెంటనే యుద్దాన్ని ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యలత, దేవి, విజయకుమారి, కనకమ్మ, పుష్ప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుక



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను శనివారం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాపిడిగూడెం రోడ్‌లో గల వాల్మీకి గుడి వద్ద వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది పాల్గొని భోజనాలు చేయడం జరిగింది.

## నారాయణపురంలో స్మశానవాటిక కోసం ఘర్షణ



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో స్మశాన వాటిక విషయంపై రెండు దళిత కులాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. నారాయణపురంలో కేటాయించిన భూమిలో రెండు కులాల వారు ఉమ్మడిగా స్మశాన వాటిక వాడుకుంటున్నారు. కాగా శనివారం ఒక కులస్థులు కొందరు ఐదు ఎకరాలకు చుట్టు లోతైన ట్రెంచ్ గాడి తీశారు. దీంతో విషయం తెలుసుకున్న మరో దళిత కులస్థులు ఆ పనులను అడ్డుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో రెండు కులాల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం న్యాయం చేయాలని తహాశీల్దార్‌కు ఒక వర్గం వారు ఫిర్యాదు చేశారు.

# బిఆర్ఎస్ పార్టీకి బలం ధైర్యం కార్యకర్తలే: నామా





<u>*వైరా రూరల్, అక్టోబర్28,(ప్రభాతవార్త):*</u>

బిఆర్ఎస్ పార్టీకి బలం, ధైర్యం కార్యకర్తలే అని ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని బూత్ కమిటీ సభ్యుల సమీక్ష సమావేశంలో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20 వార్డుల్లో ఉన్న ప్రతి బూత్ కమిటీ సభ్యులు ఈ బూత్ నెంబర్‌లలో అనుసరించాల్సిన విధి విధానాలపై సూచనలు చేశారు. ప్రతి కార్యకర్త తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎన్నికల మేనిఫెస్టోను ప్రతి ఇంటికి వెళ్లి ప్రతిఒక్కరిని కలిసి వారికి వివరించాలని అన్నారు. వారిచ్చే సూచన, సలహాలు నమోదు చేసుకొని దగ్గర ఉంచుకోవాలని ఆయన తెలిపారు. కెసిఆర్ సంక్షేమ పథకాలకు ప్రజల్లో నిలిచిపోయాయని, అలాంటి సంక్షేమ సారధికే ఓటు వేసే విధంగా వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ ఫొటోను చూపిస్తూ కారు గుర్తును చూపించి కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రజల్ని కలవాలని అన్నారు. అనంతరం బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ముందుకు పోయి ప్రతి ఇంటికి వెళ్లి కెసిఆర్ సంక్షేమం గురించి వివరించాలని, కెసిఆర్ మరల ముఖ్యమంత్రి అయితే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయని వివరించాలని అన్నారు. కెసిఆర్ మేనిఫెస్టోను ప్రజలకు చూపించి వివరించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మరల కరెంటు కష్టాలు తప్పవని, రైతుబంధు, దళితబందు లాంటి పథకాలను ఆపివేయాలని చూస్తునన్నారని వారి మాటలు నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, వైరా మండల, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, ధనేకుల వేణు, చల్లగుండ్ల నాగేశ్వరరావు, మాదినేని సునీత ప్రసాద్, తడికమళ్ళ నాగేశ్వరరావు, దారెల్లి పవిత్రకుమారి, డాక్టర్ కోటయ్య, జిల్లా నాయకులు డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, జిల్లా నాయకులు లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్‌రావు, సింహాద్రి, బోయినపల్లి క్రిష్ణమూర్తి, మాదినేని ప్రసాద్, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, మేదరమెట్ల శ్రీనివాసరావు, వైరా, పల్లిపాడు ఆలయ కమిటీ చైర్మన్‌లు మిట్టపల్లి సత్యంబాబు, ఏనుగు కృష్ణ, మహిళా పట్టణ అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, కోఆప్షన్ సభ్యులు బీబాసాహెబ్, అప్పం సురేష్, మాజీ వైస్ ఎంపిపి తన్నీరు జ్యోతి, దాసరి శ్రీనివాసరావు, దొంతెబోయిన గోపి, ఆదూరి ప్రేమ్‌కఉమార్, సుబ్బారావు, నాని, మడుపల్లి క్రిష్ణ, రంగా సత్యనారాయణ, లక్ష్మణ్, గద్వాల్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎల్లప్పుడూ అనాథలను ఆదుకుంటాం: కాపా



<u>*వైరారూరల్,,అక్టోబర్28,(ప్రభాతవార్త):*</u>

అనాథలు అవసరాలు తీర్చేందుకు వారి అవసరాన్ని బట్టి లయన్స్‌క్లబ్ వైరా చేయూతనిస్తుందని లయన్స్‌క్లబ్ విడిజి2 నంబూరు మధు, గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. వైరాలోని పుతుంబాక కృష్ణమూరినత ఇంటి వద్ద క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు లేని అనాధ విద్యార్థిని గత ఏడు సంవత్సరాలు పుతుంబాక ఇంద్రాణి ఆర్థిక సహకారంతో బిఫార్మసి పూర్తిచేసుకొని నేడు ఉన్నత చదువు మెడికల్ డీకోడింగ్ అవసరమైన ఫీజు రూ.65వేలు కాగా పుతుంబాక ఇంద్రాణి రూ.4వేలు అందించగా మిగతా మొత్తాన్ని క్లబ్ సభ్యుల సహకారంతో విద్యార్థి బానోతు వంశీకు అందించారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ యు.శ్యామ్‌బాబు, రీజన్ చైర్‌పర్సన్ లగడపాటి ప్రభాకర్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కొమిరిశెట్టి శ్రీధర్, వజినేపల్లి చక్రవరినత, చింతోజు సీత, కన్యదారి శ్రీను, హనుమాయమ్మ, చెరుకూరి వాసవి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు



<u>*కారేపల్లి, ప్రభాతవార్త:*</u>

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రతి నిరుపేద ఇంటికి అందిందని జిల్లా మైనార్టీ నాయకులు ఎస్.కె.గౌసుద్దీన్ అన్నారు. శనివారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి పంచాయితీలో 5వ వార్డు, 10వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో నాయకులు, ముస్లీం మహిళలు పాల్గొని ఇంటింటికి భారస ప్రభుత్వం అమలు చేసిన చేస్తూన్న సంక్షేమ పథకాలను వివరించారు. కళ్యాణలక్ష్మి, షాదీముభారక్, ఆసరా ఫించన్లను అందిస్తూ నిరుపేదలకు ఎంతో బాసటగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశంలో ఎక్కడా జరగడం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణలో బాగంగా పేదలకు అండగా నిలుస్తూ ఆర్థికంగా సమాజికంగా సహాయసహకారాలను అందిస్తున్నారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు మదన్‌లాల్ గెలుపుకు కృషి చేయడమే కాకుండా భారీ మెజార్టీకి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జడల వసంత, తెలంగాణ ఉద్యమ నాయకుడు రవిందర్, ఆదోని, రాములు, అదెల రామారావు, సోమందల నాగరాజు, సింగరేణి గ్రామపంచాయితీ పదోవార్డు మెంబర్షిప్ గౌసుద్దీన్, సద్దాం, ఫిరోజ్, మున్వర్, అబ్దుల్ వాహెబ్ సద్దాం, హుస్సేన్‌మైన పాలికి, సల్మాన్, సిరాజ్, వీరస్వామి, జడల వెంకటేశ్వర్లు, బట్టు కళ్యాణ్, యాకూబ్, పాషా, కొడిదల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



<u>*కారేపల్లి, ప్రభాతవార్త:*</u>

ప్రజా సేవలో నిమగ్నమైన జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను పొంగులేటి ప్రధాన అనుచరుడు ఇమ్మడి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పొంగులేటి జన్మదినంను పురస్కరించుకుని కేక్‌ను కట్‌చేసి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొంగులేటి నాయకత్వంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా నుంచి 10కి 10 స్థానాలు గెలిచితీరుతుందని అన్నారు. ప్రజా క్షేత్రంలో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారి కష్టసుఖాల్లో ఆర్థికంగా సహాయం చేస్తూ ముందుకు పోతున్న పొంగులేటి సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ప్రజల కోసం నిత్యం పనిచేస్తున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ప్రజల ఆశీర్వాదం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అదెర్ల స్రవంతి, ఎంపీటీసీ ఈశ్వరి, నందరాజ్, గుగులోతు శ్రీనునాయక్, మల్లెల నాగేశ్వర్‌రావు, మజీద్ భాష, జర్పుల ధోని, ఉపేందర్, కుమార్, మలేష్, సైదులు, కబీర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బిజేపి కృషి

<u>*సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :*</u>

బడుగు బలహిన వర్గాలను రాజకీయంగా అభివృద్ధికి బిజెపి పార్టీ కృషి చేస్తుందని అని రాష్ట్ర ఓబీసి కార్యాలయ కార్యదర్శి గౌడ వాసు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వాసు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా బిసిలకు అవకాశం కల్పిస్తున్నందుకు బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డ,అమిత్‌షా, మోడి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఇప్పటి వరకు బిసిలకు, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. కేసిఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానాని ఇప్పటి వరకు చేయలేదని విమర్శించారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం బిజెపి పార్టీతో మాత్రం సాధ్యం అవుతుందని అన్నారు. సిరిసిల్ల టికేట్ బిసిలకు కేటాయించాలని అధిష్టనానికి తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన్య కార్యదర్శి గుండెల్లి వేణు,పర్శరాములు, తడుక విజయ్, శ్రీగాథ మైసయ్య, స్వామి, మురళి గౌడ్, చరణ్, తిరుపతి, మురళి, ప్రకాష్, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచించి ఓటివ్వండి

<u>*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 28 ప్రభాతవార్త*</u>

చైతన్యవంతమైన తెలంగాణ ప్రజల్లాగా ఆలోచించి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయాలని తెలంగాణ జాగో, ప్రజాస్వామ్య వేదిక నాయకులు రిటైర్డ్ ఐఏఎస్ఆకునూరి మురళి, రిటైర్డ్ ప్రొఫెసర్లు వినాయకరెడ్డి, చలపతిరావులు అనా న్నరు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరాచౌక్ వద్ద ఓటర్ చైతన్యయాత్రలో భాగంగా బస్‌యాత్రను నిర్వహిస్తూ మాటా ్లడుతూ తెలంగాణలో అవినీతి, బంధుప్రీతి తప్ప అభివృద్ధి లేదనే విషయం తెలుసుకోవాలన్నారు. మోసపూరితమాటలతో, పథకాలతో మూడవసారి అధికారంలోకి రావడానికి మోడీ, కెసిఆర్‌లు ప్రయతి న్నస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమం,నిధులు, నీళ్లు, నియామకాలకోసం జరిగిన ఉద్యమం అని దాని ఫలితమే తెలంగాణ రాష్ట్రమైతే అభివృద్ధి ఫలాలు మాత్రం కార్పోరేట్ శక్తులకు దక్కాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో కెసిఆర్ ప్రభుత్వం రూ.18 లక్షల కోట్లు ఖర్చు చేసినా పేదలకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, కార్పోరేట్ పాఠశాలలు, కళాశాలలు నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయలేకపోయిందని విమర్శించారు.

## అంబభవాని మండపంలో అన్నదానం

<u>*సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :*</u>

పట్టణంలోని గాంధీనగర్, శాంతినగర్, వెంకంపేట, నేహ్రునగర్ అంభ భవాని మండపలలో శనివారం పౌర్ణమి సందర్భంగా అమ్మవారి మేలుకోలుపు నిర్వహించారు.అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.దేవి నవరాత్రి ఉత్సవాల ఘనంగా నిర్వహించి పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మండపల వద్ద నిర్వహకులు అన్నదానం చేయూరు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌరిశంకర్‌కు నాయకుల నివాళులు



తల్లాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండల పరిధిలోని రంగాపురంకు చెందిన కట్టా హరిప్రసాద్ తండ్రి గౌరిశంకర్ చిత్రపటానికి ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సి తాతా మధు, ఏలూరు మాజీ ఎంపి మాగంటి బాబు నివాళులర్పించారు. హరిప్రసాద్ జూబ్లిహిల్స్ ఏసిపిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సోదరుడు రాము రాజకీయాల్లో కొనసాగుతుండగా గౌరిశంకర్ దశదిన కర్మ సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతల రేణుకా అంబేద్కర్, కేశవాపురం సర్పంచ్ వనిగండ్ల అల్వేఖ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు
## స్వాములకు అన్నప్రసాదం చేసిన గణేష్



సత్తుపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

సత్తుపల్లి పట్టణ శివారులోని జేవీఆర్ పార్కుకు ఎదురుగా వేంచేసి యున్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామివారి దేవాలయంలో శనివారం పట్టణ ప్రముఖులు తోట గణేష్ పుట్టిన రోజు సందర్భంగా అయ్యప్పలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప దేవాలయంలో దీక్షాదారులకు తోట గణేష్ పుట్టిన రోజు సందర్భంగా ఆలయ చైర్మన్ దోసపాటి అమర లింగేశ్వరరావు, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ద్రోణం రాజు మల్లిఖార్జునశర్మల సమక్షంలో స్వాములకు అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఆలయ కమిటీ సభ్యులు రావి నాగేశ్వరరావు, బొలిశెట్టి శివ కుమార్, ప్రసాద దాతలు మేడి తిరుమలరావు, మామిడి శ్రీనివాసరావు, బాబురావు, శ్రీనివాసావు, గురుస్వామి పాల్గొన్నారు.

## గంగారంలో శాంతి మహోత్సవ ర్యాలీ




సత్తుపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలో 15వ బెటాలియన్ ఆధ్వర్యంలో శనివారం 2022 పోలీస్ ఫ్లాగ్ డే దినోత్సవం సందర్భంగా దేశం కోసం ప్రాణాలను సైతం కోల్పోయిన అమర వీరుల కోసం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బెటాలియన్ కమాండెంట్ పి. వెంకట రాములు జెండా ఊపి శాంతి ర్యాలీని ప్రారంభించారు. దేశ శాంతి భద్రతా రక్షణలో విధి నిర్వహణలో ఉండి తమ ప్రాణాలను సైతం కోల్పోయిన పోలీస్ అమర వీరుల ఆత్మశాంతి కోసం ఈ ర్యాలీని తలపెట్టామని అన్నారు. సమాజ రక్షణ కొరకు అశువులుబాసిన పోలీసు అమర వీరులను స్మరిస్తూ ఈ ర్యాలీ నిర్వహించడం చాలా గొప్ప విషయమని కమాండెంట్ వెంకట రాములు అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ దళాధిపతులు ఎం. ఉదయ్ భాస్కర్‌రావు, ఆర్. నాగేశ్వరరావు, ఆర్ఐలు , ఆర్ ఎస్ఐలు, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగిలో బోయ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి నాయకులతో కలిసి బోయ వాల్మీకి సంఘం పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## పాత పినపాకలో సృష్టి యొక్క సబ్బాతు దినోత్సవ వేడుక



తల్లాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండల పరిధిలోని పాత పినపాక సెవెంత్ డే అడ్వంటిస్టు చర్చి సంఘం పెద్దలు, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం సృష్టి యొక్క సబ్బాతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిఏ క్రిసెండో కో-ఆర్డినేటర్ పాస్టర్ తడికమళ్ళ మధుబాబు ప్రసంగిస్తూ దేవుని సర్వశక్తిలో విశ్వం వాక్కు ద్వారా సృష్టించబడిందని ప్రబోధించారు. దేవుడు భూమిని ఎలా ఉనికిలోకి తెచ్చాడని, యెహోవా దేవుని సృష్టికర్తగా దేవుడు ప్రదర్శించే శ్రద్ధ, దూరదృష్టి, చూపించి ఈ ప్రపంచాన్ని స్థాపించి సబ్బాతు విశ్రాంతి తీసుకున్నాడని, ప్రతి ఒక్కరు సబ్బాతును పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈస్టు తెలంగాణ సెక్షన్ చిల్డ్రన్ మినిస్ట్రీస్ డైరెక్టర్ కె. సుశీల శేఖర్, ఉమెన్ మినిస్ట్రీ డైరెక్టర్ టి. మేరీ ఫ్రాన్సిస్, సంఘ పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



తల్లాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని భారీ కేక్‌ను కట్ చేశారు. స్థానిక రింగ్ రోడ్ సమీపంలో గోపిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, దగ్గుల రఘుపతిరెడ్డి, అయిలూరి వెంకట కోటిరెడ్డి, తూము వెంకట నారాయణ, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, పగడాల లచ్చిరెడ్డి, మేడి సీతారాములు, గోవిందు శ్రీనివాసరావు బ్రదర్, షేక్ యాకుబ్‌పాషా, హరీష్‌రెడ్డి, మూకర ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం కేక్ కట్ చేసి భవిష్యత్తులో పొంగులేటి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు.

**అరుణాచలంలో....**

మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామానికి చెందిన దీవెల రామకృష్ణ ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదిన వేడుకలు తమిళనాడులోని అరుణా చలం దేవాలయ అవర ణలో జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుమోలు వెంకటేశ్వర్‌రావు, అనుమోల నరసింహారావు, దొడ్డా



నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సండ్ర



తల్లాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురం గ్రామానికి చెందిన తల్లపురెడ్డి వెంకటరెడ్డి పార్థీవదేహానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నివాళులర్పించారు. రెండు రోజుల క్రితం వెంకటరెడ్డి మృతిచెందగా శనివారం కుటుంబ సభ్యులు విదేశాల నుండి రావడంతో అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా పేరున్న వెంకటరెడ్డి అకాల మరణం విషాదాన్ని నింపింది.




## కార్మిక శ్రేయస్సుకు పట్టం కట్టండి..



పెనుబల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

దేశ జిడిపి వృద్ధి కోసం అను నిత్యం కృషిచేస్తున్న కార్మిక వర్గ సమస్యలు మీకు పట్టదా అని ఎన్నికల పోటీలో మానిఫెస్టోలు విడుదల చేసిన రాజకీయ పార్టీలను సీఐటియు రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్ ప్రశ్నించారు. శనివారం సంఘం సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజెపి తోడు దొంగలని, చీకటి ఒప్పందాలు చేసుకుని దేశ ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మిక శ్రేయస్సుకు కృషిచేసే వారికే ఉద్యోగులు, కార్మికులు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కార్మిక వర్గానికి ద్రోహం చేసిన వారికి కార్మిక సత్తా ఏమిటో చాటి చూపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, జిల్లా ఉపేందర్, జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, మస్తాన్, తాండ్ర రాజేశ్వరరావు, ప్రతాప్, చీపి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల బాబు, మిట్టపల్లి నాగమణి, లలిత, నాగేంద్ర, రామేశ్వరి, నాగలక్ష్మి, పుష్ప, పద్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం



కల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త

కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శీనన్న పుట్టిన రోజు వేడుకలను శనివారం మండలంలో కాటేపల్లి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శీనన్న తనయుడు హర్షసాయి చేతుల మీదుగా కేక్ కట్ చేసి, అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొంగులేటి, మువ్వా, కొండూరు సుధాకర్ ముఖ్య అనుచరులు, తుమ్మల, సంభాని చంద్రశేఖర్, మానవ తారాయ్ అనుచరులు, కాంగ్రెస్ నాయకులు యాస వెంకటేశ్వరరావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మట్టూరు జనార్ధన్, సర్పంచ్ మోహన్, పోట్రు సత్యం, దేవరపల్లి వెంకటేశ్వరరావు, చిత్తలూరి నరేష్, కొదమసింహం వంశీ, కప్పల బంధం జిల్లెళ్ళ కృష్ణారెడ్డి, ఎంపిటిసి గోపిరెడ్డి, జాన్‌పాషా, చుక్క, పేరువంచ, కేసరి శ్రీనివాసరెడ్డి, దామాల రాజులతో పాటు పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సభా స్థలాన్ని పరిశీలించిన డిసిఎంఎస్ చైర్మన్



కల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త

నవంబర్ 1వ తేదీన కల్లూరులో జరుగు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాశీర్వాద సభ స్థలాన్ని శనివారం ఖమ్మం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు పరిశీలించి, తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, దేవరపల్లి భాస్కరరావు, పెడకంటి రామకృష్ణ, రాచమళ్ళ నాగేశ్వరరావు, అజ్మీర జమలయ్య, సీహెచ్. కిరణ్‌కుమార్, అంజి, వెంకటేశ్వరరావు, సలీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనసు గెలిచిన నేత పొంగులేటి

**కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**
ప్రజల మనసును గెలిచిన జన హృదయ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని డిసిసిబి డైరక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటి కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను డిసిసిబి డైరక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ప్రజల సమక్షంలో భారీ కేక్ కట్‌చేసి పొంగులేటికి అభినందనలు తెలిపారు.అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రతి పేదవాని కష్టంలో అండగా నిలుస్తు మంచి మనసుతో వారి కష్టాలను తీరుస్తూ నిజమైన ప్రజా నాయకుడిగా ప్రజల మనసును గెలిచిన నేత పొంగులేటి అన్నారు.శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతగానో ఆనందంగా ఉందన్నారు.ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే అహ్మద్, మత్స్య శాఖ సొసైటి అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, గొ ర్రెల సంఘం అధ్యక్షులు ముత్తిబోయిన రామూ ర్తి, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు



భూకా య నాగేంద్రబాబు నాయక్, మాజీ మండల అధ్యక్షులు బానోతు నరసింహానాయక్, వార్డు సభ్యులు బానోతు లక్ష్మా, తొండల ముత్తయ్య, దారావత్ హరిశ్చంద్ర, బండి లక్ష్మీనర్సు, బండి ఉపేందర్,దొడ్డా వేణు, జలగం శ్రీను, బోడ శ్రీను, రామచంద్రయ్య, బండి నరసింహారావు, సత్తి వీరబాబు, బానోతు వీరన్న, ఈర ఉపేందర్, ఎస్‌కె షంషుద్దీన్, బండి నరసింహారావు, చల్లా నాగేశ్వరరావు, చల్లా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మల్లిబాబు యాదవ్



**కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం జోగ్గూడెంలో హట్కార్ శంకర్ కుటుంబాన్ని పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ శనివారం పరామర్శించారు.ఇటీవల శంకర్ నాయక్ మాతృమూర్తి మరణించటంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామ పెద్దలను కలసి వారి బాగోగులను, క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు.పెన్షన్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు వచ్చే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారా వస్తాయని చెప్పారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే మల్లిబాబు యాదవ్ తమ ఇండ్లకు వచ్చి పరామర్శించటం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే అహ్మద్, గ్రామపెద్దలు పుల్‌సింగ్‌నాయక్, భూక్యా లక్ష్మణ్, జర్పుల రవీందర్, రాజేష్, రమేష్, దారావత్ బాలకృష్ణ, బానోతు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు మేకలకు వ్యాధి నివారణ టీకాలు

### 30 నుండి వచ్చే నెల 20 వరకు పిపిఆర్ టీకాలు

**కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**
కామేపల్లి మండల పరిధిలోని గ్రామాలలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 30 నుండి వచ్చే నెల 20వరకు గొర్రెలు, మేకలకు ఉచితంగా పిపిఆర్ వ్యాధి(పారుడు వ్యాధి) నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ గోపీ కృష్ణ శనివారం తెలిపారు.గొర్రెలు, మేకల పెంపకం దారులు అన్ని గొర్రెలు, మేకలకు టీకాలు వేయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బిజెపి బిసి సిఎం ప్రకటన పట్ల వేముల హర్షం

**కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**
భారతీయ జనతాపార్టీ బిసి సిఎం ప్రకటన పట్ల ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట నారాయణ శనివారం హర్షం వ్యక్తం చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్,బిఆర్ఎస్ బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని ఆరోపించారు.బిజెపి ఎన్నికలకు ముందుగానే బిసి ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పటం గర్వకారణమన్నారు.కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు టిక్కెట్ల కేటాయింపులోను అగ్రవర్ణాలైన వెలమలకు, రెడ్లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి బిసిలకు తీవ్ర అన్యాయం చేసారని విమర్శించారు.బిజెపి టిక్కెట్ల కేటాయింపులో బిసిలకు పెద్ద పీట వేసిందన్నారు.బిసి సిఎంను ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రంలో దాదాపు 2 కోట్ల మంది ఉన్న బిసిలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ బిజెపి అని తెలిపారు.బిసి సిఎం ప్రకటన చేసిన పార్టీ అగ్రనేతలు అమిత్‌షా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులకు వేముల వెంకట నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## సుందరయ్య కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**కామేపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కామేపల్లిలోని ఏనూటి సుందరయ్య కుటుంబాన్ని మండల కాంగ్రెస్ కమిటి,ప్రజా ప్రతినిధులు శనివారం పరామర్శించారు.ఇటీవల సుందరయ్య మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కలి ్పంచారు.సుందరయ ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమా ్మలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపిటిసి సభ్యులు రాంరెడ్డి జగన్నాధరెడ్డి,నల్లమోతు లక్ష ్మయ్య,సర్పంచ్ అజ్మీర అర్జున్, గ్రామశాఖ అధ ్యక్షులు భూకా ్య లాలునాయక్, ఆర్కెపురం యూత్ అధ్యక్షులు గండు సాగర్, మండల నాయకులు కొర్రా రాములు, భూక్యా సీతారాములు, కాళంగి చలమయ ్య, ఏనూటి శ్రీను, పాల్గొన్నారు.

## మున్నురుకాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

### - మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్ శ్రీధర్‌బాబుకు వినతి

**మంథని - ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత ్వం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో మున్నురుకాపు కారో ్పరేషన్‌నుఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రూ.5వేల కోట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ మున్నూరు కాపు డివిజన్ అధ్యక్షుడు పార్వతి కిరణ్, ఉపాధ్యక్షుడు బాసాని తిరుపతి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే ్య శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందించారు. ఈమేరకు మున్నూరు కాపు సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మాణంచేసిన వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్రంలో సుధీర్గ కాలంగా మున్నూరు కాపు కార్పోరేషన్‌నుఏర్పాటు చేయాలని డిమాండ్ ఉందని ప్రస్తుత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో దీనిని పొందుపర్చాలని వారు కోరారు. కోకాపేటలో ప్రభుత్వం కేటాయించిన 5ఎకరాల స్థలం రూ. 5కోట్లు ఏమాత్రం సరిపోవటం లేదని జనాభా ప్రాతిపతికన రూ. 10కోట్లు కేటాయించాలని వారు కోరారు. ప్రతి జిల్లాలో మున్నూరు కాపు భవనాలకు స్థలంతో పాటు రూ.2కదోట్లు కేటాయించాలన్నారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గం కేంద్రంలోను మండల కేంద్రంలోనూ కాపుసంఘం భవనంతో పాటు 1ఎకరం స ్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మండల మున్నూరు కాపు అధ్యక్షుడు తూండ్ల రమేష్, డివిజన్ మీడియా కనీ ్వనర్ ఇనుముల సతీష్, నాయకలు కుడుదుల వెంకన్న, లైశెట్టి రాజు, ఆకుల శ్రీనివాస్, రమేష్, తోట పాపయ్య, కూర కోటేష్, దుబాసి రవిందర్ పాల్గొన్నారు.

## నేడు హాలియాలో మంత్రి సత్యవతి పర్యటన

**పెద్దవూర, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**
పెద్దవూర మండలం నుండి గిరిజన తండాల నుండి అత్యధిక సంఖ్యలో గిరిజనులు తరలిరావాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జటావత్ రవినాయక్, పెద్దవూర మండల పిఏసిఎస్ ఛైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి తెలిపారు. గిరిజనులు హాలియాలో జరగబోయే సభకు అత్యధిక సంఖ్యలో గిరిజనులు తరలిరావాలని కోరారు.

## గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం చేసిన హర్షరెడ్డి



**నేలకొండపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**
రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ కోఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమారుడు పొంగులేటి హర్షరెడ్డి శనివారం అనాసాగరం, సదాశివపురం, నేలకొండపల్లి గ్రామాలలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు ఆయన వివరిస్తూ ప్రచారం చేసారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్ధి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్‌లను అభ్యర్థిస్తూ ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, చెరువు స్వర్ణ, కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న, కుక్కల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనన్న జన్మదినోత్సవ వేడుకలు



**నేలకొండపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**
రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ కోఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి 58వ జన్మదినోత్సవంను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కొత్తకొత్తూరు గ్రామం నందు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. బర్త్‌డేకేక్‌ను కాంగ్రెస్ నాయకురాలు చెరువు స్వర్ణ కట్ చేసి అందరికి పంచారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వివిద రాజకీయ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారందరికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, మండల కాంగ్రెస్ నాయకులు చెరువు స్వర్ణ, నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న, కుక్కల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ద్రోహి రేవంత్‌రెడ్డి

**కురవి, అక్టోబర్28, ప్రభాతవార్త**



టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గిరిజనుల ద్రోహి అని బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ అన్నారు. శనివారం మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి గిరిజనుల, లంబాడిలను ఉద్దేశించి వెయ్యి రూపాయలకు, గుడుంబాకు ఓట్లు వేస్తారని అనడం బాధాకరన్నారు. అంటే లంబాడిలు రేవంత్‌రెడ్డి దృష్టిలో కేవలం ఓట్లు అమ్ముకునే వాళ్ల మాదిరిగా కనిపిస్తున్నారా అంటూ మండిపడ్డాడు. గిరిజన జాతిపట్ల హేళనగా మాట్లాడిని రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తక్షణమే పిసిసి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మరోసారి గిరిజనులపై నోరుజారితే ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో బోజ్యానాయక్, బాధావత్ వీరన్న, శ్రీనునాయక్, యుగేందర్, కిరణ్‌నాయక్, మిట్టునాయక్, సుమన్‌నాయక్, కిస్టునాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో గృహలక్ష్మి నిలిపివేత

**నాన్ షెడ్యూల్ ఏరియాకు మినహాయింపు**

**ఆదివాసీ సేన పిటిషన్‌పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు**

**"పెసా" నిబంధనలు అనివార్యమన్న న్యాయస్థానం**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయాలనుకున్న "గృహలక్ష్మి" పథకానికి షెడ్యూల్డ్ ఏరియాలో ఎదురు దెబ్బతగిలింది. తెలంగాణా హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులివ్వడంతో గిరిజన ప్రాంతాల్లో నివసించే గిరిజనేతర నిరుపేద కుటుంబాలకు నిరాశే మిగిలినట్లయింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆదివాసీసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాడి.సాయిబాబు రిట్‌పిటిషన్ నెంబర్: 29444/2023 ప్రకారం వ్యాజ్యం దాఖలు చేయగా, గౌరవ జస్టిస్ సివి.భాస్కరరెడ్డి బెంచ్.,19.10.2023 తేదీన ఇంటీరియం రిలీఫ్ ఇస్తూ నోటీస్ బిఫోర్ ఎడ్మిషన్‌గా తీసుకున్నారు. 16 ప్రభుత్వ విభాగాలను ఇందుతో ప్రతివాదులుగా చేర్చారు. వివరాలిలా ఉన్నాయి. రాష్ట్రంలోని కనీస గూడు లేని నిరుపేదల ప్రయోజనాలకోసం కెసిఆర్ సర్కార్ "గృహలక్ష్మి" పేరుతో ఒక వినూత్న పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. జిఓఎంఎస్ నెంబర్: 25/తేది:21.06.2023 పై దీనికోసం కసరత్తు మొదలయింది. ఐతే గిరిజన ప్రాంతాల్లోని గిరిజనేతరులకు ఇళ్ళ పట్టాలు ఇచ్చే అవకాశం లేకపోవడంతో., ఈ అంశంమీదనే వ్యవహారం హైకోర్టుకు చేరింది. "తెలంగాణా షెడ్యూల్డ్ ఏరియా (ఎల్‌టిఆర్) 1/59 తోబాటుగా 1/70 సవరణ నేపథ్యంలో పొందుపరచిన "పెసా చట్టం 1996 రెడ్‌విత్ /స్టేట్‌రూల్స్" తదనుగుణంగా ఈ గృహలక్ష్మి జీఓ వర్తించదని పిటిషనర్ న్యాయస్థానం ముందు వాదించారు. పంచాయతీ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్ట్ ఏరియా (పెసా) చెబుతున్న దాని ప్రకారం గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వాలు ఏదేని ప్రజాహిత పథకాలు అమలు చేయడానికి దాన్లో పొందుపరచిన అనేక నిబంధనల ప్రకారమే అంతా జరగాల్సి ఉంటుందని గుర్తు చేశారు. సెక్షన్ 4 (సి)-(ఎఫ్) ఆప్ పెసా చట్టంలో ఆంక్షలు ఉన్నాయని, గిరిజనేతరులకు నివేశన స్థలాల పట్టాలివ్వరాదని, అసలు ఇక్కడ ఎలాంటి భూమిపైనాకూడా వారికి హక్కులు ఉండవని, అలాంటప్పుడు గృహలక్ష్మి పథకాన్ని షెడ్యూల్డ్ ఏరియాలో అమలు చేసే వీలేలేదని గట్టివాదన వినిపించారు.

**పిటిషనర్‌కు అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు :**

ఈ క్రమంలో న్యాయస్థానం ఆదివాసీ సేన వాదనలతో ఏకీభవించింది. కాన్స్టిట్యూషనల్ ఆర్డర్-1950 ప్రకారం షెడ్యూల్ ఏరియాల్లో గిరిజనేతరులకున్న ఆంక్షలను పరిగణలోకి తీసుకోవాలని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. అందువల్ల జిఓ నెంబర్: 25/తేది:21.06.2023 లో పేర్కొన్న అంశాల్లో "గిరిజన ప్రాంతాల్లో ఈ పథకం కింద ప్రస్తుతానికి ఏవిధమైన లబ్ధినీ ఎవ్వరికీ అందించరాదని (మోనిటరీ బెనిఫిట్)., తదుపరి ఉత్తర్వులు ఇచ్చేదాకా ఈ మధ్యంతర ఉత్తర్వులు అమలులో ఉంటాయని" ఆర్డర్ ఇచ్చారు. ఐతే నాన్‌షెడ్యూల్డ్ ఏరియాల్లోని లబ్ధిదారులకు ఇది వర్తించదని, అక్కడ మాత్రం ప్రభుత్వం ఈ జిఓ లో పొందుపరచుకున్న విధివిధానాలను స్వేచ్ఛగా అమలుచేసుకోవచ్చని స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతివాదులకు నోటీస్‌లు ఇచ్చి 16.11.2023 తేదీకి కేసుని వాయిదా వేశారు.

# ఎన్నికల ప్రక్రియకు అవసరమైన వాహనాల కోసం నివేదికలు అందజేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**



ఎన్నికల ప్రక్రియకు అవసరమైన వాహనాలు కోసం నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రియాంక ఆల అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో రవాణా కార్యాచరణ నివేదిక, నామినేషన్ ప్రక్రియకు ఆర్‌వో కార్యాలయాల్లో ఏర్పాట్లు, 31వ తేదీ వరకు నూతన ఓటర్ల నమోదు తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలోని 1095 పోలింగ్ కేంద్రాలకు మెటీరియల్ సరఫరాకు 138 సెక్టార్లుగాను, 149 రూట్‌లుగాను విభజించినట్లు చెప్పారు. పోలింగ్ నిర్వహనకు 4380 మంది పోలింగ్ సిబ్బంది, 2190 మంది పోలీసులు మొత్తం 6570 మంది జాబితా సిద్ధం చేసినట్లు చెప్పారు. నియోజకవర్గాల వారీగా అవసరమైన వాహనాలు కోసం మినీ, పెద్ద వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సులు వివరాలను అందజేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మొత్తం 217 వాహనాలు అవసరమవుతున్నట్లు ప్రాథమికంగా నివేదికలు సిద్ధం చేశామని, రిటర్నింగ్ అధికారులు పరిశీలన చేసి అవసరాన్ని బట్టి నివేదికలు అందజేయాలని అన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు 18 ఏళ్లు నిండిన వారు నూతన ఓటరుగా నమోదు కావడానికి అవకాశం ఉన్నందున వచ్చిన ధరఖాస్తులు ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. నవంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతున్నందున రిటర్నింగ్ అధికారులు వారి వారి కార్యాలయాల్లో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం రిటర్నింగ్ అధికారులు రాంబాబు, శిరీష, మంగీలాల్, డీఆర్‌వో రవీంద్రనాథ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దారా ప్రసాద్, నియోజకవర్గ కేంద్రాల్లోని సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బాణాసంచా దుకాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి

**పోలీస్ కమిషనర్**

**ఖమ్మం, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలో బాణాసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు నవంబర్ 5వ తేదీ సాయంత్రం లోపు పోలీస్ కమిషనర్ కార్యాలయానికి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని, అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణాసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్, నగర పాలక, అగ్నిమాపకశాఖలు నిర్ధేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాణాసంచా వ్యాపారులతో పాటు, టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు ఫారం ఏఈ -5 ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్, చలానా రిసిప్ట్, ఆధార్ కార్డ్, ఫోటో జతపరచి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అందజేయాలన్నారు. అనుమతి లేకుండా బాణా సంచా నిల్వ చేసినా, తయారుచేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణాసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# వచ్చేది, గెలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



**- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరం 22వ డివిజన్ నందు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పల్లా కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని, ప్రసంగించారు. వచ్చేది, గెలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. ఇక్కడ ప్రజలు నా వాళ్ళు అని, నేను వాళ్ళ బిడ్డను అని, గడచిన 9 ఏళ్లుగా వారి కష్టాల్లో, సుఖాల్లో భాగస్వామ్యం అయ్యానని అన్నారు. మునుపెన్నడూ లేనంత అభివృద్ధి ఈ నాలుగేళ్లలో చేసుకున్నామని, ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గడపగడపకు అందించామని అన్నారు. మన ఈ అభివృద్ధి అగకూడదు అంటే మనం మన బీఆర్ఎస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా డివిజన్ నుండి 100 మంది యువత బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో శ్రీను, జేమ్స్, లక్ష్మణ, కోటేష్, కిరణ్, పిహ్వాల్ సతీష్, ఎండి.అసిఫ్, సోను, ఎండీ.పాషా, మ్యాక్స్, మమేష్, సాయి, రాము, చింటు, నవీన్, పండు, గణేష్, రాహుల్, శేఖర్, గోపి తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ పల్లా రోజ్ లీన, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఖామార్, జెడ్.సుధాకర్, దారా ప్రవీణ్, లక్ష్మి, సుజాత, స్పందన, శ్రీకాంత్, జగన్, శ్యామ్యుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలి

**-రక్షణలో ఆదర్శంగా నిలుద్దాం..**

**-మణుగూరు ఏరియా రక్షణ పక్షోత్సవాల్లో ఏరియా జీఎం దుర్గం రామచందర్,జీఎం(ఎడ్యూకేషన్) ఎన్.వెంకటేశ్వరరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 28 :**




రక్షణతో కూడిన ఉత్పత్తి చేసి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఆదర్శంగా నిలుద్దామని, సింగరేణి సంస్థ ఉద్యోగులు రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని రక్షణ తనిఖీ బృందం కన్వీనర్, జీఎం(ఎడ్యూకేషన్) ఎన్.వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా మణుగూరు ఓసీ నందు నిర్వహించిన 54వ రక్షణ వారోత్సవాల్లో భాగంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణు గూరు ఏరియా ఉద్యోగులు, కార్మికులు ఎలాంటి తారతమ్యం లేకుండా సంస్థ అభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేస్తారన్నారు. ఏరియాలో ఎంతో గొప్పగా ఉత్పత్తి లక్ష్యం సాధించి రికార్డు సృష్టించారని అన్నారు. ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలని ఆయన కోరారు. అనంతరం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ పచ్చని తోరణాలతో ఒక పండగ వాతావరణంలో రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 26 నుండి వచ్చే నెల 9 వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహించు కార్యక్రమంలో భాగంగా తనిఖీ బృందాలు ఏరియాను సందర్శించి పరిశీలించనున్నట్లు ఆయన తెలిపారు. చిన్న ప్రమాదం అందర్ని అబాసుపాలు చేస్తుందని ప్రతి ఒక్కరు రక్షణపై దృష్టి పెట్టి ఉత్పతికి పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాసచారి, రక్షణ తనిఖీ బృందం అధికారులు, ఏరియా అధికారులు, యూనియన్ల నాయకులు రాజమల్లు, శంకర్‌రావు, బాలాజీనాయుడు, పోశమల్లు, సుదర్శన్, సధానందం, కృష్ణమోహన్, ఈసం కృష్ణయ్య, జేవీ రమణ, నర్సిరెడ్డి, రవీందర్, రాజేశ్వరరావు, భాస్కర్‌రావు, అవినాష్, నవీన్, అనిల్, సదయ్య, ఇత్యాధిపాషా పాల్గొన్నారు.

# మన ప్రాంతాల అభివృద్ధి మన బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యం

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరం 6వ డివిజన్ రస్తోగి నగర్‌లో కార్పొరేటర్ నాగండ్ల కోటి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని, ప్రసంగించారు. మన ప్రాంతాల అభివృద్ధి మన బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమన్నారు. ఒకప్పుడు ఇక్కడ కనీసం త్రాగడానికి నీరు, రోడ్లు, విద్యుత్ దీపాలు కూడా ఉండేవి కాదు అని అన్నారు. కానీ నేను ఎమ్మెల్యే, మంత్రి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు, వసతులు అందించి వాటిని మెరుగుపరచడం జరిగిందన్నారు. మనం వేసే ఓటు అభివృద్ధికే అని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంను హ్యాట్రిక్ కొట్టేలా గెలిపించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న వారు మాధవరావు, జానకిరామయ్య, నామా వెంకన్న, ఎలవెల్లి వెంకటరావు, వడ్డె రమేష్, చాగంటి రమేష్, రత్నకుమారి, కమలమ్మ, పుష్ప, సులోచన, రాము, కేసమ్మ, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం నగరం మమత రోడ్‌లోని హార్వెస్ట్ పాఠశాలల ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని, ప్రసంగించారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత రవిమారుత్, పార్వతి రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలోని బోధనా, బోధనేతన సిబ్బందితో మంత్రి పువ్వాడ మాట్లాడి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.